జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం

## నేను.. మోదీ.. పవన్ కళ్యాణ్ ఒక టీం

## మాలో ఎవరు తప్పు చేసినా చాలా నష్టం అపారం

## వేంకటేశ్వర స్వామి పెట్టిన ప్రాణభిక్షతోనే పేదలకు సేవ చేస్తున్నా

- 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు
- సూపర్-6 పథకాలు, మేనిఫెస్టో హామీల అమలుపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు
- మరో పథకాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నేను.. మోదీ.. పవన్ కళ్యాణ్ ఒక టీం



**అమరావతి**

నేను, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక టీంగా పని చేస్తున్నామని, మాలో ఎవరు తప్పు చేసినా అపార నష్టం జరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సూపర్-6 పథకాలు, మేనిఫెస్టో హామీల అమలుపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శనివారం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే.. మనం అనుకున్న లక్ష్యానికి విఘాతం కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఎన్డీఏ సంకల్పానికి ప్రతి ఒక్కరూ పని చేయాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం... తెలుగు జాతిని నెంబర్-1 రాష్ట్రంగా చేయడానికి అందరూ పని చేయాలి. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం. గత ఐదేళ్ల కాలంలో చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలు చేశారు. - మిగతా 3లో

# ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్



- 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చాం
- 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యం
- సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించాం
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



# ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

- ప్రచారంలో జోరు పెంచిన నటుడు విజయ్
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ
- ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వనన్న విజయ్
- అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడుకు ద్రోహం చేయనని వ్యాఖ్య
- బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తు ఉండదని స్పష్టీకరణ

# రాజ్యసభకు కేజ్రీవాల్?



- పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు
- ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ
- రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి



# డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

- ఒడిశాలో ప్రధాని మోదీ
- 60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు
- ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం
- గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం
- ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి
- డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది'



# అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ

**అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి



- 'ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్ పాలన సాగింది
- సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం
- భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుంది
- రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది
- మీ పాత్ర ప్రత్యక్షంగా ఉంటుంది.
- జగన్ చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు.

**చిత్తూరు**

ఏపీలో చంద్రబాబు అన్యాయ పాలన చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఓట్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి. బూత్ లెవల్‌లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. చిత్తూరులో వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన - మిగతా 3లో

# ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది
- పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు
- ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.




# బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ




## నాలెడ్జి ఎకానమీ దశనుయువత అందిపుచ్చుకోవాలి

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ అని, స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ ప్రారంభించిన స్వదేశీ 4జీ నెట్వర్క్ కార్యక్రమంలో - మిగతా 3లో



# దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

- బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్
- తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయి
- ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు
- చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

# డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

**భువనేశ్వర్ :** 'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది. ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం. గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం. ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి. బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడుగు వేసింది. నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మేము రూ. 70 వేల కోట్ల ప్యాకేజీని ఆమోదించాం. ఇది భారతదేశానికి రూ. 4.5 లక్షల కోట్ల పెట్టుబడిని తెస్తుంది. డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది' అని ప్రధాని మోదీ తన ఒడిశా పర్యటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 27న ఒడిశాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఝార్సుగూడలో, టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం తదితర రూ. 60 వేల కోట్లకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఝార్సుగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

ఈరోజు ప్రారంభమైన బెర్హంపూర్-ఉధ్నా అమృత్ భారత్ రైలు



గుజరాత్‌లోని ఒడియా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఝార్సుగూడ ర్యాలీలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్వదేశీ 4జీ సేవలు ఈరోజు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ర్యాలీకి ముందు ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ గృహ యోజన కింద 50 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద వికలాంగులు, వితంతువులు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారు, ప్రకృతి వైపరీత్యాల బాధితులతో పాటు బలహీన గ్రామీణ కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనున్నారు.

డిజిటల్ ఇండియా ఫండ్ కింద, 18,900 కంటే ఎక్కువ 4ఉ టవర్లు నిర్మించడం జరిగింది. ఇవి మారుమూల ప్రాంతాలతోపాటు, సరిహద్దు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలోని సుమారు 26,700 గ్రామాలను కలుపుతాయి. ఈ టవర్లు 2 మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులకు సేవలు అందిస్తాయి. ఈ టవర్లు సౌరశక్తితో నడిచేవి, వీటిని భారతదేశంలో అతిపెద్ద గ్రీన్ టెలికాం టవర్ కాంప్లెక్స్‌గా, స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక అడుగు ముందుకు వేస్తాయి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి, అనేక రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇవి కనెక్టివిటీని, ప్రాంతీయ అభివృద్ధిని పెంచుతాయి. వీటిలో సంబల్పూర్-సరళ రైలు ఫ్లైఓవర్ శంకుస్థాపన, కోరాపుట్-బైగూడ లైన్ డబ్లింగ్, మనబార్-కోరాపుట్-గోర్పూర్ లైన్ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఒడిశా తోపా పొరుగు రాష్ట్రాల మధ్య వస్తువులు, ప్రజా రవాణానున మెరుగుపరుస్తాయి. స్థానిక పరిశ్రమలు, వాణిజ్యాన్ని కూడా బలోపేతం చేస్తాయి.బెర్హంపూర్-ఉధ్నా (సూరత్) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. ఇది అంతర్ రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. పర్యాటకాన్ని పెంచుతుంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. బెర్హంపూర్‌లోని ఓఐఅఉ మెడికల్ కాలేజీ, సంబల్పూర్‌లోని ఎఐటూంఖీ లను ప్రపంచ స్థాయి సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

# ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. శనివారం తమక్కల్ జిల్లాలోని వెస్టర్న్ కొంగు రీజియన్‌లో విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పైన, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైన విమర్శల వర్షం కురిపించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం డీఎంకే నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించొద్దని ప్రజలకు సూచించారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తాము ఎప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడు రాష్ట్రానికి ఎన్నటికీ ద్రోహం చేయబోమని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు డీఎంకేకు ఓటు వేస్తే అది పరోక్షంగా బీజేపీకి ఓటు వేయడమే అవుతుందని అన్నారు. అధికార డీఎంకే కేంద్ర ప్రభుత్వంతో రహస్య ఒప్పందం



కుదుర్చుకుందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, మహిళల భద్రత వంటి ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఆచరణ యోగ్యమైన ప్రణాళికలను మాత్రమే తాము ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆకాశంలో కోటలు నిర్మించాలనే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తరహా రోడ్లు నిర్మిస్తామని ఆచరణకు అందని హామీలు ఇవ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

నమక్కల్ తమిళ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన భూమి అని ఆయన అభివర్ణించారు. నమక్కల్‌కు చెందిన పి. సుబ్బరాయన్ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార డీఎంకే ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని విజయ్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నేతలు కూడా తమ నాయకురాలు జయలలిత ఆదర్శాలను మరిచిపోయారని ఎద్దేవాచేశారు. పైకి 'అమ్మ' పేరును జపిస్తున్నప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి రహస్యంగా చర్చలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు తమిళనాడుకు రాష్ట్రానికి చేసిన మేలు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పోరు టీవీకేకు, డీఎంకేకు మధ్య జరగనుందన్నారు. కాగా తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కొత్తగా ఏర్పాటైన టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తులు మొదలుపెట్టాయి.

# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు.. పక్కా ఆధారాలున్నాయి: డీజీపీ

**లేహ్:** లద్దాఖ్ పర్యావరణ ఉద్యమకారుడు, సామాజికవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న(సెప్టెంబర్ 26 శుక్రవారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. లద్దాఖ్ రాజధాని లేహ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మరణించగా, 70 మంది గాయపడ్డారు. యువతను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించాడన్న కారణంతో జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద డీజీపీ ఎస్.డి.సింగ్ జమ్వాల్ ఆధ్వర్యంలో సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన సొంత గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా.. సోనమ్ వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయంటూ లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన ప్రకటన చేశారు. పాక్‌తో





సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్న డీజీపీ.. పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డీజీపీ వెల్లడించారు. ఓ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారితో వాంగ్‌చుక్‌కు సంబంధాలున్నాయని పేర్కొన్న డీజీపీ.. తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయంటూ స్పష్టం చేశారు. పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి కూడా వాంగ్‌చుక్ హాజరైనట్లు తేలిందన్నారు. కాగా, లద్దాఖ్‌లో అశాంతి, ఉద్రిక్తతలకు వాంగ్‌చుక్ కారణమంటూ కేంద్ర హోంశాఖ ఆరోపించిన సంగతి తెలిసిందే. అరబ్ వసంతం, నేపాల్ జెన్%-%జెడ్ ఉద్యమాల గురించి యువతకు నూరిపోస్తూ, వారిని రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడింది. అయితే, కేంద్ర ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను వాంగ్‌చుక్ ఖండించారు. హింస వెనుక తన ప్రమేయం లేదని తేల్చిచెప్పారు.

## పాలస్తీనాకు మద్దతు ఇవ్వడమంటే.. యూదులను చంపడమే: నెతన్యహూ

**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యహూ ప్రసంగిస్తున్న సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. కొన్ని



దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యహూ మాట్లాడుతున్న సమయంలో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. పాలస్తీనాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ తప్పుపట్టారు. యూదులను ఊచకోత కోసేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గాజాలో రెండేళ్లుగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను ఆపేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా కూడా తన వంతు ప్రయత్నంగా దౌత్యపరమైన చర్చల ద్వారా ఇజ్రాయిల్ దూకుడు అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన ప్రతినిధులు పాలస్తీనా స్టేట్‌కు ఆమోదం తెలిపారని, హమాస్ నేరాలను చూసి కూడా వాళ్లు మద్దతు ఇచ్చారని నెతన్యహూ ఆరోపించారు. పాలస్తీనాకు మద్దుతు ఇవ్వడం అంటే యూదుల్ని చంపడమే అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజాలో గత రెండేళ్ల నుంచి 65 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది.

## నేనేం వారాంతపు రాజకీయ నాయకుడిని కాదు విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

ఇంటర్నెట్‌డెస్క్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ప్రతి శనివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో తమిళనాడు



ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ విజయ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. రాజకీయ నాయకుడిగా తన కార్యక్రమాలను వారంలో ఒక రోజుకు మాత్రమే పరిమితం చేయడానికి తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదన్నారు. "నేను శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదు. ఆదివారాల్లో కూడా నేను ప్రయాణిస్తూనే ఉంటాను. అంతెందుకు ఈ రోజు ఏ రోజు అనేది కూడా నాకు తెలియదు" అని ఉదయనిధి పేర్కొన్నారు. తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై సైతం విజయ్ ప్రచారశైలిని తప్పుబట్టారు. విజయ్ తెర వెనక నిలబడి మాట్లాడుతున్నారని.. ముందుగా ఆయన బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకుడంటే వారాంతాల్లో మాత్రమే కాకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా విజయ్ కేవలం శని, ఆదివారాల్లోనే ప్రజలకు అందుబాటులోకి వస్తారన్నారు. తాము ఏడాది పొడవునా ప్రజల్లోనే ఉంటామన్నారు. కాబట్టి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. టీవీకే నిజమైన రాజకీయ పార్టీగా ఉండాలనుకుంటే ఆ పార్టీ అధినేత, ఇతర నేతలు తమ వైఖరిని మార్చుకోక తప్పదన్నారు.

**బిహార్ మహిళల ఖాతాల్లోకి పదేసి వేలు**

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకే శనివారాల్లో ప్రచారాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తమిళగ వెట్రి కళగం పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలో విజయ్ అధికార డీఎంకేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భాజపా పైనా విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు





**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు.ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

## రాజ్యసభకు కేజ్రీవాల్?



**న్యూఢిల్లీ:** ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుధియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ జరుగుతోంది. అయితే, రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఓటింగ్ కాగా, నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 13 ఆఖరు తేదీ. రాజ్యసభకు వెళితే జాతీయ అంశాలపై ఎన్‌డీయేను ఢీకొట్టడంతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయగలరన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్(%ూూూ్రా%)నకు భారీ షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ మూడు వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు.

## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

అంతర్జాతీయ సరిహద్దును దాటుకొని దేశంలోకి చొరబడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినా ఉగ్రవాదులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముఠాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటాయని అన్నారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్‌ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామని అశోక్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని, అయితే వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్ముకశ్మీర్‌లో బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉన్నాయని చెప్పారు.

# డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి'

-మొదటిపేజీ తరువాయి

పుంగనూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. 'ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్ పాలన సాగింది. సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది. మీ పాత్ర ప్రత్యక్షంగా ఉంటుంది. జగన్ చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కానీ, వైఎస్ జగన్.. ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన చేశారు.

టీడీపీ కమిటీలు దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తాయి. జగనన్న సైనికులు అని గర్వంగా చెప్పుకునే విధంగా మీరు పనిచేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ మేము ఉన్నాము అని చెప్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మనకు 18 లక్షలు మంది క్రియాశీలక సైన్యం ఉంది. ఎల్లో మీడియా, సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మన వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వాటిని అడ్డుకుంటున్నారు. వ్యక్తిత్వ హననం, అబద్ధపు ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాను మన సోషల్ దీటుగా ఎదుర్కొంటోంది. వ్యక్తిగతంగా దాడికి రెడ్ బుక్ ఉపయోగించారు.

మనం డిజిటల్ బుక్‌ను లాంచ్ చేశాం. కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నాం అనే దానికి ఇది గుర్తు. ఫిర్యాదులు వస్తున్నాయి, వీడియోలు రికార్డు చేస్తున్నాం. డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా నమోదు చేయవచ్చు. చట్టబద్ధంగా వారిని శిక్షించేందుకు ఇది ఉపయోగ పడుతుంది. ప్రతీ ఒక్కరికి పార్టీ గుర్తింపు కార్డులు అందిస్తాం, టెక్నాలజీ వాడుకుని ముందు వెళ్తున్నాం. అన్యాయమైన పాలన చంద్రబాబు సాగిస్తున్నారు. ఓటర్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ కార్యకర్త, నాయకులు అప్రమత్తంగా ఉండాలి, బూత్ లెవల్లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలి. నిర్మాణాత్మకమైన పార్టీగా, సంస్థాగతంగా సిద్ధం చేస్తాం. రాబోయే 30 ఏళ్లలో తిరుగులేని శక్తిగా వైఎస్సార్‌సీపీని బలోపేతం చేస్తున్నాం. ప్రత్యర్థులను వణుకు పుట్టించేలా ఈరోజు పుంగనూరు నియోజకవర్గం సమావేశానికి హాజరయ్యారు. బీటలు వారిన కోటలు టీడీపీ అని వ్యాఖ్యలు చేశారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశాం. గ్రామ కమిటీలకే పూర్తి బాధ్యత, రాబోయే ఐదేళ్లు వీరికే బాధ్యత అప్పగిస్తామన్నారు. భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ..'రాష్ట్రంలో అన్ని కమిటీలు నియమించిన మొట్టమొదటి నియోజకవర్గం పుంగనూరు నియోజకవర్గం. రాబోయే జగనన్న ప్రభుత్వంలో కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత. జగనన్న మాటగా మీరు గ్రామస్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాట్లు ఈసారి జరగనివ్వను. కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత అని జగనన్న చెప్పారు. ఈసారి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది అని హామీ ఇచ్చారు.

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

**కాకినాడ :** వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజ కవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలం గా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుధీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు



పదవులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పుడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుధీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి చవ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

# దశమి నాటికి అమరావతి సర్కార్ భవనం... ఓపెనింగ్

6 ఎకరాలు... 160 కోట్లు..!

**విజయవాడ :** ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సిస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్‌ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా "అ" అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు.దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తన కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్,



వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి.నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014-19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది. నిజానికి ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

## ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం...

-మొదటిపేజీ తరువాయి

రామతీర్థంలో రాముని తలను తీసేశారు.. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు... దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా అని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. పీ4లో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం. మొత్తంగా 99,822 మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ౖ రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం... దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నాం. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ మేనిఫెస్టో హామీల అమలుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో మరో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రకటించారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. చాలా ఆలోచించి ఈ పథకానికి 'పేదల సేవలో' అనే పేరు పెట్టామని ఉద్ఘాటించారు. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతృప్తి ఇస్తోందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు.

**ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం...**

టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అభివృద్ధి - సంక్షేమం - సుపరిపాలన ద్వారా ఏపీ పునర్: నిర్మాణం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాడు చెప్పామని.. నేడు అమలు చేసి చూపుతున్నామని వివరించారు. 'ఆటోడ్రైవర్ల సేవలో' పేరుతో ప్రతి ఏడాది రూ.15 వేలు ఇస్తామని ప్రకటించారు. అక్టోబరు 4వ తేదీన 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభిస్తున్నామని.. ఏపీలోని 2,90,234 మంది లబ్ధిదారులుగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఏదైనా కారణంతో ఎవరైనా లబ్ధిదారుల పేరు ఈ జాబితాలో లేకపోతే.. వారి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటోడ్రైవర్ల స్కీమ్ ను వర్తింపచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పథకానికి రూ.435 కోట్ల ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు రూ.12 వేలు మాత్రమే ఇచ్చేదని.. తాము రూ.15 వేలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**పెద్దఎత్తున ఫించన్లు ఇస్తున్నాం..**

'ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్దఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను కూటమి ప్రభుత్వం ఇస్తోంది. జగన్ గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. మా ప్రభుత్వంలో ఉన్న సచివాలయ సిబ్బందితో తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నాం. నెలకు రూ.2,745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలూ తీసుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**స్త్రీ శక్తి ద్వారా రూ.8.86 కోట్ల లిఉచిత ప్రయాణాలు..**

'ఏడాదికి రూ.32,143 కోట్ల పెన్షన్ల నిమిత్తం మా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7,295 కోట్లు పెన్షన్ల కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం మనం ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకూ మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీమ్ కు ఏడాదికి రూ.2,963 కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఏపీలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది ఈ పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. దీని అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ

-మొదటిపేజీ తరువాయి

సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. నడిపించే నాయకుడు లేక దేశం ఇన్నాళ్లూ అవస్థలు పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని కలగన్నానని అది ఇప్పుడు సాకారం అవుతోందని సీఎం తెలిపారు. గతంలో టెలికామ్ రంగంలో ఇచ్చిన నివేదికతో ఇప్పుడు ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఒక బిలియన్ సబ్ స్క్రైబర్లు కలిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్ తో బీఎస్ఎన్ఎల్ దేశంలోనే ఓ శక్తివంతమైన సంస్థ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను ప్రతీ రోజూ అందించటం అభినందనీయమని సీఎం అన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశ ప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ స్టాక్ తయారు చేసుకున్న అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారటం చారిత్రాత్మకమని అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోదీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారుచేశారని ప్రశంసించారు. భారత్ లో తయారైన కోవిడ్ వ్యాక్సిన్ వంద దేశాల్లోని వారినీ కాపాడిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన చాలా ఉత్పత్తులు, సాంకేతికతను విదేశాలు వినియోగిస్తున్నాయని సీఎం అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని .. భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్%-%1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.

## ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్

**అమరావతి :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా గోవా తరహాలో చీరాల ప్రాంతంలో బీచ్ టూరిజం అభివృద్ధిపై చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రశ్నించారు. దీనిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమాధానం ఇచ్చారు. బీచ్ పర్యాటకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించామని చెప్పారు. పర్యాటకానికి పరిశ్రమ హోదా ఇచ్చామని.. దీని వల్ల పర్యాటక ప్రాజెక్టులకు రాయితీలు ఇచ్చే అవకాశం ఏర్పడిందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో హోం స్టేలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూన్నామని వెల్లడించారు. పర్యాటక రంగంలో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టూరిజంపై శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. 2028కి హోటల్ రూంల సంఖ్య 50 వేలకు పెరుగుతాయన్నారు. టూరిజంలో ఉద్యోగాల కల్పన తమ పాలసీ అని స్పష్టం చేశారు. 2024- 29 ప్రత్యేక టూరిజం పాలసీ అమలులోకి వచ్చిందన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ వచ్చిందన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ఏపీలో పెట్టుబడులు కోసం ముందుకు వస్తున్నారని వెల్లడించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టే ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. స్థానికాంగా ఉన్న ఇంటి యజమానులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కార్వాన్‌లను ఉపయోగించి... టూరిజం అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

# కూలుతున్న హిమాలయాలు

కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుని చర్యలు కావని శాస్త్ర విజ్ఞానం మనకి చెబుతూనే ఉంది. దీనికి కారణం పర్యావరణ విధ్వంసం, కార్పొరేట్ దురాశ, రాజకీయ నిర్లక్ష్యమే! హిమాలయాలు ప్రమాదంలో ఉన్నాయి. ఇటీవలి ఘటనలు పంజాబ్‌లో వరదలు, జమ్ముకాశ్మీర్‌లో హఠాత్తుగా కురిసిన కుండపోత వానలు ఉత్తరాఖండ్‌లో బురదమేట వేయడంతో గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోవడం, ఒకప్పుడు తాత్కాలిక ప్రకృతి వైపరీత్యాలుగా పరిగణించబడేవి. కాని, నేడు నిరంతర పరిణామాలైపోయాయి. ఒక్కరాత్రి కురిసిన కుండపోత వాన శతాబ్దాల మానవ నివాసాల్ని తుడిచిపెట్టేయడం ఒక భయానక, సాధారణ ఘటనగా మారిపోయింది. ఇదంతా ఒక క్రూరమైన పరిస్థితికి దారితీస్తుంది. ముందు మీడియా వాలిపోతుంది. జరిగిన దుర్ఘటనను, దాని ఫొటోలను, అక్కడి బీభత్సాన్ని ప్రపంచానికి వెదజల్లుతుంది. రాజకీయ నాయకులు సంతాప సందేశాల్ని వెళ్లగక్కుతారు. "వీరోచిత"మైన తాత్కాలిక ఉపశమన చర్యలు ప్రకటిస్తారు. కెమేరాలు అవతలికి పోగానే చేసిన వాగ్దానాలు గాల్లో కలిసిపోతాయి. మరో ఉపద్రవం వచ్చేంతవరకు చెవులు చిల్లులు పడేంత నిశ్శబ్దం అలుము కుంటుంది. పొంచి వున్న అసలు జబ్బును కాక రోగ లక్షణాలకు గోశాయి చిట్కాలు వేయటం మన పాలకులకు అలవాటైపోయిన విద్య. ఇటీవలి దుర్ఘటన ఒక సంక్షోభం. అది అర్థం కావాలంటే పైపైన చూస్తే చాలదు. లోతుల్లో కెళ్లి పరిశీలించాలి. పాలకులు చెప్పే అభివృద్ధి నమూనా ఎంతటి బోలైందో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఏమి చెప్తున్నారో వినాలి. ఉత్తరాఖండ్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పి.సతి "ప్రస్తుత ప్రమాదకర వర్షాలకు కారణం ఒక అరుదైన ప్రమాదకర వాతావరణ మార్పుల 'కాక్ టెయిల్' అంటారు" ఉత్తర భారతదేశంలో వర్షాలు ఏడాదిలో రెండు పద్ధతుల్లో పడతాయట. ఒకటి నైరుతి రుతుపవనాలు. రెండు పశ్చిమానున్న కల్లోల పరిస్థితివల్ల. రెండవది చలికాలంలో రాగా, మొదటిది ఎండాకాలంలో వస్తుంది. ఏమైనా, కొన్ని సందర్భాల్లో నైరుతీ వర్ష రుతువు జూన్ నుండీ సెప్టెంబరు మధ్య ఎండాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో చురుగ్గా ఉంటోంది. పడమటి కల్లోల పరిస్థితులు కూడా ఇదే సమయంలో అదనంగా, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితులు విపరీతమైన తేమతో కలిసి హిమాలయాలవైపు కదుల్తాయి. ఇది మూడురకాల తేమ సంగమించే పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయి. ఇది పశ్చిమ హిమాలయాల్లోనూ, ఒకింత మధ్య హిమా లయాల్లోనూ విపరీత వర్షపాతానికి కారణమవుతున్నది. ఇది వారం దాకా కొనసాగుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో వచ్చిన వరదల ఉపద్రవానికి కారణమైంది. నేటి పరిస్థితికీ అదే కారణం. అల్పపీడన ద్రోణి ఉత్తరాఖాండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకరించి ఉండింది. దీనివల్ల తూర్పునున్న కాళీనది నుండి సట్లెజ్ వరకు 16, 17 నదులకు ఏకకాలంలో వరదలొచ్చాయి. ఇటీవలి వరకు ఈ అల్పపీడన ద్రోణి పశ్చిమ హిమాలయాలపై నుంది. కాశ్మీర్ నుండి ఉత్తరాఖాండ్ వరకు ప్రతి నది ప్రమాద సూచికకు దగ్గరిగా లేదా దాటి ప్రవహిస్తున్నాయి. ఈ కాలంలో మైదాన ప్రాంతంలో విస్తృతంగా వరదలొస్తున్నాయి. ఈ వరదలకు కారణం పర్యావరణ మార్పులేననేది స్పష్టం. పైగా వర్షాకాలంలో పూర్తి మార్పులు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితి గతంలో అరుదుగా చూసేవారం. నేడు హిమాలయ పర్యావరణ వ్యవస్థ పెళుసు(ఫ్రైజైల్)గా తయారైంది. వాతావరణ పరిస్థితులు భారీవానలకు కారణమైతే, మానవ చేష్టలు ఈ వాతావరణ మార్పులను మానవ కారక మహావిపత్తుగా మార్చాయి. ఇది ప్రకృతి కారక సంక్షోభంకాదు. ఇది ప్రాధాన్యతల వల్ల ఏర్పడిన సంక్షోభం. మనం ఎలా అభివృద్ధి చెందాలో, ఎవరికోసం అభివృద్ధి చెందాలో నియంత్రించకపోతే మన నిర్లక్ష్యాన్ని హిమాలయాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. హిమాలయాల వయసు తక్కువ. భూమి పలకల కదలికల (టెక్టానిక్ మూవ్‌మెంట్) వల్ల ఏర్పడ్డాయి. అందుకే భారీ నిర్మాణాలు ఇక్కడ జరుగరాదు. చాలా ఆచితూచి నిర్మాణాలు జరపాలి. నేడు దీనికి భిన్నంగా జరుగుతోంది. అది ప్రమాదకరమైంది. అడవుల విధ్వంసం, భారీ ప్రాజెక్టుల కోసం జరిగే బ్లాస్టింగులు, నదీ గర్భంలో జరిగే ఇసుక తవ్వకాలు, నిలకడలేని చోట జరిగే నిర్మాణాలు ఇప్పటికే పెళుసైన హిమాలయాల్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఎంతవరకూ మానవ కార్యకలాపాలు అనుమతించగలవో హిమాలయాలకు ఒక లెక్కుంది. కాని విపరీతమైన నిర్మాణాలు, ప్రణాళికలేని టూరిజం, అన్ని వాతావరణాలకు (ఆల్ వెదర్) సరిపోయే రోడ్ల పేర నిర్మించిన చార్‌ధామ్ రోడ్డు వంటివి ఈ లెక్కను దాటుతున్నాయి. ఇవన్నీ ఈ ప్రాంతాన్ని మరింత దుర్బలంగా తయారు చేస్తున్నాయి. మనం వెంటనే కదలకపోతే పర్యావరణం మళ్లీ మార్చ వీలులేని స్థితికి నెట్టబడుతుంది. దానివల్ల మైదాన ప్రాంత ప్రజలతో సహా కోట్లాది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడతాయి. గత కొద్ది దశాబ్దాలుగా హిమాలయాల కథ ఈ ప్రమాదకర పరిణామంలో ఉంది. నదుల వెంట నిర్మించిన రోడ్లు పథకంలేని పట్టణీకరణకు గుర్తుగా మిగి లాయి. వరదలు వచ్చే ప్రాంతంలో పుట్టుకొచ్చిన పట్టణాలు, అస్థిరమైన పర్వత సానువుల్లో బహుళ అంతస్తుల భవనాలు, హెూటళ్లు, పాఠశాలలు వంటి నిరంతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వీటికి ఎటువంటి భూగర్భ అంచనాలు గాని, నియంత్రణలు గానీ లేవు. ఉదాహరణకు 'ధరాలీ'నే తీసు కుందాం. అది కొంత ఎత్తులోనే ఉంది. కాని కొట్టుకొచ్చిన ఒండ్రు, మట్టిపై నిర్మించిన మరో గ్రామం ధ్వంస మైపోయింది. దానికి బాధ్యులెవరు? అక్కడ నిర్మాణానికి అనుమతించిన ప్రభు త్వమా? ప్రమాదం ఉంటుందని తెలిసినా ఇండ్లు నిర్మించుకున్న ప్రజలా? బతుకు దెరువుకు అంతకంటే మార్గంలేని పరిస్థితులా? నిజానికి మనందరిదీ సమిష్టి బాధ్యతే! ముందే స్క్రిప్ట్ అంతా తెలిసినా మనం నిర్లక్ష్యం చేశాం. హిమాచల్‌లోని ఛిర్‌గావ్‌నే తీసుకుందాం. 1997లో మేఘ విస్ఫోటనం 200 మందిని బలిగొంది. దానికి ఆనాడు ప్రకృతిని నిందించారందరూ! కానీ, అది మానవ తప్పిదం. నిర్లక్ష్య నిర్ణయాలు, కార్పొరేట్ల పేరాశతో అస్థిరమైన అభివృద్ధి నమూనా పర్వతాన్ని పెళుసుగా తయారుచేసింది. స్థానిక ప్రజలకు తెలిసిన విషయాలుగాక అశాస్త్రీయ ప్లానింగ్ ఫలితమిది. 28 ఏండ్ల తర్వాత అదే ఛిర్‌గావ్ నేడు మరింత చిక్కటి జనసాంద్రతతో ఉంది. నాడు తుడిచి పెట్టుకుపోయిన ప్రాంతంలోనే నేడు బస్టాండ్, ఇతర భవనాలు నిర్మించారు. అడవుల్ని రక్షించాలని, భవనాల నిర్మాణాలు నియంత్రించాలనే శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టించుకునే నాధుడే లేడు. ఎందుకంటే రాజకీయులకు పర్యావరణ పరిరక్షణకన్నా, కార్పొరేట్ల, బిల్డర్ల లాభాలే ముఖ్యం. వారి దృష్టిలో నదులు, అడవులు, రియల్ ఎస్టేట్ నిర్మాణానికి పనికొచ్చే సాధనాలు. ఉపద్రవం జరిగిన తర్వాత బుల్‌డోజర్లు, హెలికాప్టర్లు వస్తాయి. అసలు జరుగకుండా చూసే ప్లానింగ్, స్లోప్ మ్యాపింగ్, మొత్తం సమా జాన్ని సన్నద్ధం చేసుకోవడం లాంటి వాటికి నిధుల లేమి వెంటాడుతోంది. రాజకీయ సంకల్పం అసలు కనపడడంలేదు. దీనికి పరిష్కారం కనుగొనడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు. మనం కోరుకునే అభివృద్ధి ఏ విధమైంది? అది ఎవరికి లబ్ధిచేకూర్చాలి? ఇవి కీలక ప్రశ్నలు. చర్చ దీన్నుండి పక్కదారి పట్టకూడదు. అసలు స్థానిక ప్రజల కేంద్రంగా ప్లానింగ్ జరగాలి. వారి సాంప్రదాయబద్ధమైన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో సమ్మిళితం చేసి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కనుగొనాలి. ఇదంతా జరగాలంటే నిర్ణయాలు కింది స్థాయి ప్రజా సమూహాలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజ బృందాలు కలిసి పనిచేసే ఏర్పాట్లుండాలి. అపుడు ప్రమాదాన్ని పసిగట్టగలుగుతారు. సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రచించి అటు ప్రజల్ని, ఇటు పర్యావరణాన్ని కాపాడగలుగుతారు. అభివృద్ధి అనేది పైనుండి కిందికి రుద్దేదికాదు. ప్రజలతో, స్థానిక వాస్తవాలతో సంబంధం లేకుండా ఉండరాదు. కొండచరియలు విరిగి పడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుడి చర్యలు కాదని శాస్త్రవిజ్ఞానం చెప్తూనే ఉంది. వాతావరణ విధ్వంసం, రాజకీయ నిర్లక్ష్యం, కార్పొరేట్ దురాశవల్లనే ఈ పరిస్థితి దాపురించింది.

# సాంస్కృతిక పునరుజ్జీవానికి పునాది



తెలంగాణలో విద్యావైజ్ఞానిక రంగాల అభివృద్ధికీ, సాంస్కృతిక పునరుజ్జీవనానికీ నిరంతరం కృషి చేసిన వైతాళికుడు, ప్రసిద్ధ రచయిత, చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు. తెలంగాణ ప్రాంతపు చరిత్ర, సంస్కృతిపై విశేష పరిశోధన చేసిన గొప్ప బాషా శాస్త్రవేత్త. ఆయన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాతగా, శాసన పరిశీలకునిగా, బాలవాఙ్మయ కర్తగా, ఉత్తమ అధ్యాపకునిగా, తెలంగాణ సాంస్కృతిక వికాస చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో గ్రంధాలయ అధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారు. విజ్ఞాన చంద్రిగా గ్రంథమాల కార్యాలయ ప్రముఖులుగా, ఆంధ్ర జనసంఘ కార్యవర్గ సభ్యులుగా, లక్ష్మణరాయ పరిశోధకమండలి కార్యదర్శిగా, ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థాపక సభ్యులుగా, ఆంధ్ర చంద్రికా గ్రంథమాల ప్రధాన సంపాదకులుగా, విజ్ఞానవర్ధినీ పరిషత్తు సభ్యులుగా, సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ ప్రధాన సంగ్రాహకులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా. బహుముఖ సేవలను అందించారు. ఆదిరాజు వీరభద్రరావు (16.11.1892 - 28.9.1973) 1892 నవంబర్ 16న ఖమ్మం జిల్లా దెందుకూరులో వెంకమ్మ, లింగయ్య పంతులకు జన్మించారు. తల్లి దండ్రులు చిరుప్రాయం లోనే మరణించగా, శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం వ్యవ స్థాపకులైన రావిచెట్టు రంగారావు ఆదిరాజును చేరదీశారు. దాంతో హైదరా బాదులోని చాదర్‌ఘాట్ హైస్కూలులో మెట్రిక్ చదివారు. 1901లో కొత్తగా స్థాపించిన శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం నిర్వహణలో భాగస్వామ్యం వహించే అవకాశం వీరభద్రరావు లభించింది. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయానికి తొలి గ్రంథపాలకులుగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనారు. విఖ్యాత పరిశోధకులు కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు హైదరా బాదులో 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను స్థాపించారు. ఆదిరాజు దానిలో సహాయకునిగా చేరారు. స్థానిక అననుకూల పరిస్థితుల వల్ల కొమర్రాజు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను 1908లో బ్రిటీషాంధ్ర రాజధాని మద్రాసు (నేటిచెన్నై)లు తరలించిన తరుణంలో, లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయటానికి మద్రాసు వెళ్ళారు. 1914 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల హైదరాబాదుకు మారడంతో ఆదిరాజు వారు తిరిగి హైదరాబాదుకు చేరుకున్నారు. 1914లో హైదరాబాదుకు తిరిగివచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యారు. ఆ తరువాత ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణ గూడలోని బాలికోన్నత పాఠశాలలోనూ తెలుగు పండితులుగా పనిచేశారు. మర్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1914 నుండి 1921 దాకా చాదర్‌ఘాట్ హైస్కూలులో ఆతర్వాత 1949 నుండి 1953 దాక నారాయణ గూడా బాలికోన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ తర్వాత సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంగ్రాహకులుగా వ్యవహరించారు. 1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికై ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించి నప్పుడు దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేశారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చారిత్రక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు సేకరించి "తెలంగాణ శాసనాలు" పేరిట పెద్ద గ్రంథాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి అసమానమైనది. ఆదిరాజుకు బాగా పేరు తెచ్చిన గ్రంథాల్లో ప్రాచీనాంధ్ర నగరములు , మన తెలంగాణా అనేవి ప్రధానమైనవి. అలంపురం, ఆనెగొంది, కళ్యాణి, కొండాపురం, కొలనుపాక, గోలకొండ,పానుగల్లు, ప్రతిష్ఠానం, బోనగిరి, రాచకొండ, వరంగల్లు, వేల్పుగొండ అనే ప్రసిద్ధ నగరాలకు సంబంధించిన పూర్వరాజుల, రాణుల, మంత్రుల, శిల్పుల, గాయకుల, కవుల జీవిత చారిత్రక విశేషాలతో పాటు భౌగోళిక, సాంఘిక ఆర్థిక మత విషయాలను, ఆ పట్టణాల పతన హేతువులను నిష్పక్షపాతంగా వివేచించి ఎన్నో అపూర్వ విషయాలను వెలుగులోనికి తెచ్చారు. నాణెములను గురించి, చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్ర గురించి వివరిస్తూ భారతదేశంలో అతి ప్రాచీన నాణేలు తొలిసారిగా తెలంగాణ ప్రాంతమైన కరీంనగర్ లో దొరికాయని, నాణేలు ముద్రించే టంకసాలలు సైతం తెలంగాణలో ఉండేవని ఒకటి కొండాపూర్‌లో, రెండవది కోయిలకొండలో ఉండేదని చారిత్రకాధారాలతో నిరూపించారు. ఆదిరాజు ఆనాడు పేర్కొన్న కొన్ని తాళపత్రగ్రంథాలు - శ్రీకృష్ణ శతానందీయం, తాలాంక నందినీ పరిణయం, దశరథరాజ నందినీ పరిణయం లాంటి కావ్యాలు పండిత పరిష్కృతాలయి వెలుగులోకి వచ్చాయి. తెలంగాణకు సంబంధించిన విభిన్న అంశాలను సత్య దృష్టితో పరిశీలిస్తూ వెలువరించిన గ్రంథం "మన తెలంగాణం". ఆదిరాజు వారికి బాగా పేరు తెచ్చిన మరో గ్రంథం "షితాబుఖాన్ లేక సీతాపతిరాజు" చరిత్ర. 68 గ్రీకు పురాణ దేవతలకు సంబంధించిన కథలను, హిందూ దేవతలతో పోల్చి బాలురకీ అర్థమయ్యే రీతిలో సులభ వ్యావహారిక శైలిలో "గ్రీకు పురాణ కథలు" పేరుతో ప్రచురించారు. విద్యార్థుల కోసం రఘునాథ నాయకుడు, మార్కోపోలో, మీరాబాయి, శ్రీహర్షుల సంక్షిప్త జీవిత చరిత్రలు ప్రచురించారు. జానపద సాహిత్యం, గ్రామనామాలు, వ్యక్తి చరిత్రలు, శాసనాలు, చరిత్రలు, దర్శనీయ స్థలాలు, సంస్కృతి సంబంధాలు, ఆచార వ్యవహారాలు, సామెతల జాతీయాల వివరణ, మహబూబునగర్, మెదక్, నల్లగొండ లాంటి వివిధ జిల్లాల స్వరూప స్వభావాల గురించిన వ్యాసాలు, వంటి ఎన్నో పరిశోధనాత్మక విశ్లేషణలు చేసారు. దక్కన్ రేడియోలో మొదటి సారి తెలుగులో ప్రసంగించిన వ్యక్తి ఆదిరాజు కావడం విశేషం. దాదాపు నూట యాభై రేడియో ప్రసంగాలు చేశారు. హైదరా బాదులో ఆ కాలంలో వెలసిన ప్రతీ సాహిత్య సాంస్కృతిక సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన ఆదిరాజు 1973 సెప్టెంబర్ 28న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# రేబిస్‌పట్ల ప్రజల అపోహలు



పూర్తిగా నివారించదగిన రేబిస్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, తీసుకోవలసిన తగు జాగ్రత్తలను వివరించడం, కుక్క కాటు పట్ల అపోహలను రూపుమాపడానికి 2007 నుంచి ప్రతి ఏట సెప్టెంబర్ 28 రోజు "ప్రపంచ రేబిస్ దినం (వరల్డ్ రేబిస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. రేబిస్ టీకాలను రూపొందించిన ప్రముఖ కెమిస్ట్, మైక్రోబయాలజిస్ట్ "లూయిస్ పాశ్చర్" వర్ధంతి సందర్భంగా ఈ వేదికను వాడుకోవడం జరుగుతోంది. ప్రపంచ రేబిస్ దినం -2025 ఇతివృత్తంగా "అవగాహన కల్పించడం, టీకాలు వేసుకోవడం, నివారించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. జంతువులు, మానవులకు రేబిస్ సోకకుండా సురక్ష చటీకాలు అందుబాటులో ఉన్నందున రేబిస్ వ్యాధి కట్టడి సులభసాధ్యం అవుతున్నది. రేబిస్ వ్యాధి సోకినపుడు మెదడుతో పాటు కేంద్ర నాడీమండల వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. రేబిస్ వైరస్ సోకినపుడు వచ్చే రేబిస్ వ్యాధి పట్ల ప్రజల్లో అపోహలు, తప్పుడు సమాచారాలు, అవాస్తవ భ్రమలు, దురభిప్రాయాలు, అవగాహన లేమి కారణాలతో తమ ప్రాణాలను సహితం కోల్పోవడం చూస్తున్నాం. రేబిస్ వ్యాధికి కారణమైన జంతువులకు, ముఖ్యంగా కుక్కలకు రేబిస్ టీకాలు వేసిన యెడల ఈ వ్యాధి నిరోధించబడుతుంది. రేబిస్ వ్యాధి 99 శాతం ప్రాణాంతమే అయినా 100 శాతం నివారించదగినదే. రేబిస్ వ్యాధి కట్టడికి కుక్కలకు టీకాలు వేయించడం, వీధి కుక్కల జనాభాను నియంత్రించడం, భయాన్ని వీడి వాస్తవాలను అర్థం చేసుకోవడం జరగాలి. ఐరాస లక్ష్యాల ప్రకారం 2030 నాటికి "రేబిస్ మరణాలు లేని" లేదా "జీరో రేబిస్ మరణాలు" ప్రపంచాన్ని నిర్మించాలని ప్రణాళికలను అమలు చేస్తున్నది. రేబిస్ వైరస్ వ్యాధి కారణ మరణాల్లో 95 శాతం వరకు ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. కుక్క కాటు వేసిన వెంటనే(15 నిమిషాల్లో) ఆ ప్రాంతాన్ని నీటితో శుభ్రం చేయడం, వెంటనే రేబిస్ టీకా పూర్తి డోసులను తీసుకోవడం తప్పక జరగాలి. అశ్రద్ధ చేసినపుడు ప్రాణాంతర స్థాయి వస్తుందని తెలుసుకోవాలి. రేబిస్ వ్యాధి దాదాపు 150 దేశాల్లో నమోదు అవుతున్నది. కేవలం భారత్‌లోనే 40 శాతం రేబిస్ కేసులు బయట పడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సాలీనా 59,000 మంది, భారత్‌లో 20,000 మంది రేబిస్ వ్యాధితో మరణిస్తున్నారు. రేబిస్ మరణాల్లో దాదాపు 40 శాతం ప్రజలు 15 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. కుక్క కాటు పట్ల అవగాహన లేని కారణంగా నిర్లక్ష్యం చేయడంతో ప్రాణాలు పోతున్నాయి. కుక్క కాటుతోనే కాకుండా పిల్లలు, గబ్బిలాలు, ముంగీసలు కాచు వేయడం లేదా గీరడం వల్ల కూడా రేబిస్ వ్యాధి రావచ్చని గమనించాలి. రేబిస్ వ్యాధి లక్షణాల్లో జ్వరం, బలహీనత, వాంతులు, దురద, మింగడంలో ఇబ్బందులు, లాలాజలం అతిగా ఊరడం, కండరాల నొప్పులు, వణుకు, తల నొప్పి, ఉద్రేకం, గందరగోళం, మస్తిష్క లోపం, నీటిని చూస్తే భయం (హైడ్రోఫోబియా), కోమాలోకి వెళ్లడంతో మరణం లాంటివి కనిపిస్తాయి. వీధి కుక్కలు లేదా జంతువులను తాకకుండా ఉండడం, సాధు జంతువులకు టీకాలు వేయించడం, సాధు జంతువులు బయటకు వెళ్లినపుడు జాగ్రత్తగా పర్యవేక్షించడం, కాటు వేసిన లేదా గీరిన వెంటనే నీటితో శుభ్రం చేయడం, వెంటనే పూర్తి డోసుల టీకాలను తీసుకోవడం, విచిత్ర ప్రవర్తన కలిగిన కుక్కల సమాచారాన్ని అధికారులకు అందించడం విధిగా జరగడానికి ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి. కుక్క కాటుతో మాత్రమే రేబిస్ వస్తుందనే అవాస్తవాలను నమ్మకపోవడం, చిన్న కాటు లేదా గీరినపుడు ఏమీ కాదని నిర్లక్ష్యం చేయడం, కాటు వేసిన కొన్ని రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయట పడతాయని తెలుసుకోవడం, రేబిస్ వైరస్ కలిగిన కుక్కల నోటిలోంచి నురగ కారడం, ఒక్కసారి రేబిస్ టీకా జీవితకాలం పని చేయదని గమనించడం, సాంప్రదాయ పద్ధతులతో రేబిస్ చికిత్సలను మానేయడం లాంటి జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రాణాపాయం తప్పుతుంది. నేడు భారత వీధుల్లో దాదాపు 40 మిలియన్ల వీడేది కుక్కలు ఉన్నట్లు అంచనా. అత్యధిక సంఖ్యలో వీధి వీధిన సంచరిస్తున్న వీధి కుక్కలకు టీకాలు వేయడం కొంత కష్టమే అయినా వాటికి టీకాలు వేస్తూ, వాటి సంతానోత్పత్తిని కట్టడి చేయడం సమాంతరంగా జరగాలి. భారత ప్రభుత్వం దేశవ్యాప్త ఆసుపత్రుల్లో రేబిస్ టీకాలను అందుబాటులో ఉంచడంతో పాటు ఉచితంగా వేయడం కనీస కర్తవ్యంగా ఏర్పాటు చేయాలి.

## జ్ఞాన సంపన్నులు దివ్యాంగులు

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు "అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)"ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు "అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)" పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం-2025 ఇతివృత్తంగా "సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే మోతలు, శబ్ద కాలుష్య కోరల్లో చిక్కి 1.1 బిలియన్ల యువత వినికిడిలోప విష వలయం బారిన పడుతున్నట్లు తేల్చారు. చెవిటి సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగుల హక్కులను కాపాడడం, ఉచిత విదియను కల్పించడం, సంజ్ఞ భాషలను నేర్పడం, జీవనోపాధులు కల్పించడం, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం, వృత్తి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, వారి కుటుంబాలకు చేయూత ఇవ్వడం, దివ్యాంగులను గౌరవించడం, క్రీడల్లో ప్రోత్సహించడం, పలు ఉత్సవాల్లో భాగస్వామ్యం కల్పించడం, పలు రంగాల్లో రాణించిన వారిని సన్మానించుకోవడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. దివ్యాంగులు 21 రకాలుగా ఉన్నారు. భారత్‌లో 2.21 శాతం జనాభా దివ్యాంగుల వర్గంలో ఉన్నారు. వీరిలో 56 శాతం వరకు పురుషులు, 44 శాతం మహిళలు ఉన్నారు. భారతీయ దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామాల్లోనే నివసిస్తున్నారు అంగవైకల్య జనాల్లో 20 శాతం నడవలేని వారు, 19 శాతం దృష్టిదోషం ఉన్న వారు, 18 శాతం ఇతర వైకల్యాలు ఉన్న వారు, 8 శాతం బహు విధ వైకల్యాలతో బాధ పడుతున్న అభాగ్యులు ఉన్నారు. దివ్యాంగుల్లో 42 శాతం వరకు వివాహాలకు దూరంగా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంగవైకల్య వర్గాల్లో 36 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు పొంది ఉన్నారు. దివ్యాంగుల్లో 62 శాతం పురుషులు, 42 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యతను కలిగి ఉన్నారు. వీరిలో 8.5 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంగవైకల్యం పుట్టుకతో లేదా ప్రమాదాలు, అసంబద్ధ జీవనశైలి పాటించడంతో రావచ్చు. అంగవైకల్యం ఎలా సంభవించినా వారి బాధలు మాత్రం వర్ణనాతీతం. సాధారణంగా వినికిడి లోపంతో మాట్లాడలేక పోవడమనే సమస్య కూడా ఇమిడి ఉంటుంది.

# కార్పొరేట్ల కోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది





సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దండాల సుబ్బారావు విమర్శ

**బద్వేల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** భారతదేశంలో హిందుత్వం పేరుతొ మతోన్మాదాన్ని కార్పొరేట్ శక్తులను బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పెంచి పోషిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దండాల సుబ్బారావు అన్నారు. బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు నేడు రేపురెండు రోజులపాటు జరగనున్న సిపిఎం బద్వేల్ ప్రాంతీయ శిక్షణ తరగతులు జిల్లా కమిటీ సభ్యురాలు గౌసియా బేగం అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు ఉదయం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు పాల్గొన్నారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య వైశ్యామ్యాలను పెంచి పోషిస్తుందని మతాల మధ్య అగ్గి రాజేస్తూ వాటి మధ్యలో కూర్చొని చలికాచుకుంటుందని వారు విమర్శించారు. దేశంలో లౌకికవాదాన్ని మంట కలుపుతూ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను దారిమళ్లిస్తూ నియంతలాగా దేశాన్ని మోడీ పరిపాలిస్తున్నాడని దీనికి రాష్ట్రంలోని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోడు కావడం దురదృష్టకరమని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు, దేశంలోని ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగ వ్యవహరిస్తూ భారతదేశ సంస్థలన్నింటినీ వారికి తాకట్టు పెడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తుందని వారు దుయ్యబట్టారు, పెద్ద నోట్ల రద్దు పేరుతో వందల మంది ప్రాణాలను బలికొన్న చరిత్ర ఎన్డీఏ కూటమిదని జీఎస్టీ పేరుతో సంవత్సరాల పాటు ప్రజలను దోచుకొని బీహార్ ఎన్నికల నేపథ్యంలో కొంతమేర జీఎస్టీ ని తగ్గిస్తూ దేశ ప్రజల కోసం పనిచేస్తున్నట్లు ఫోజులు కొట్టడం మోడీ ప్రభుత్వానికి మాత్రమే చెల్లిందని వారు దుయ్యబట్టారు, కార్పొరేటు వ్యక్తులకు సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలుస్తూ దేశ ప్రజల మీదమోయలేని భారాలు మోపడం చుస్తే కార్పొరేట్ శక్తుల పట్ల మోడీ ప్రభుత్వానికున్న ప్రేమ తేటతెల్లమవుతుందని వారు విమర్శించారు, అమెరికా అధ్యక్షుడు మన దేశ అంతర్గత విషయాల్లో పెత్తనం చేస్తూ ఉంటే నోరు ఎత్తడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అని వారు విమర్శించారు, మోడీ ఓ పక్క మతోన్మాదాన్ని మరోపక్క కార్పొరేట్ వ్యక్తులను అడ్డుపెట్టుకొని దేశంలో పరిపాలన సాగి స్తున్నాడని ప్రజల చైతన్యం ముందు ఇవి ఎప్పుడైనా బద్దలు కాక తప్పదని వారు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం టౌన్ కార్యదర్శి కే,శ్రీనివాసులు టౌన్ కమిటీ సభ్యులు,చిన్ని, శివ,నాగేంద్ర బాబు, సుబ్బారాయుడు, మురప్రసాద్ పోరుమామిళ్ళ మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ బద్వేల్ రూరల్ మండల కార్యదర్శి డి,వెంకటేష్,జయరాజ్, సరోజమ్మ, యానాదయ్య, అట్లూరు మండల కార్యదర్శి ఈ,రమణయ్య, దుర్గమ్మ, స్వప్న, చంద్ర, సరస్వతి గోపవరం మండల కార్యదర్శి నరసింహ,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం వ్యవహార శైలి మార్చుకోవాలి




కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి

**బద్వేల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కై ఓట్లు దొంగతనానికి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహార శైలి మార్చుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈరోజు లక్ష సంతకాల సేకరణలో భాగంగా ఏఐసీసీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు పోరుమామిళ్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు మరియు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఎన్.డీ. విజయ జ్యోతి. పిసిసి సభ్యులు అన్వర్ లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలో అవకతవకలు సృష్టించి భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కై అనేక రకాలుగా ఓట్ల చోరీకి పాల్పడుతుందని వారు హెచ్చరించారు అంతేకాకుండా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నలకు ఎన్నికల సంఘం దగ్గర ఎలాంటి సమాధానం లేదని, ఎన్నికల సంఘానికి ప్రశ్నలు వేస్తుంటే భారతీయ జనతా పార్టీ ఉలిక్కిపడటం హాస్యాస్పదంగా ఉందని,ఇలాంటి పరిణామాలన్నీ భారతీయ జనతా పార్టీకి ఎన్నికల సంఘానికి ఉన్న దోస్తీని తేటతెల్లం చేశాయని కాబట్టి భారతీయ జనతా పార్టీ దేశాన్ని పరిపాలించే హక్కు కోల్పోయిందని బిజెపి పాలనకు ఇక నూకలు చెల్లాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వేస్తున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పలేక నీళ్ళు నములుతున్న విషయం దేశ ప్రజలంతా గమనిస్తున్నారని, ఎన్నికల సంఘం ఇకనైనా తన వైఖరి మార్చుకొని అనేక రకాలుగా ఓట్ల చోరీ జరుగుతున్నటువంటి పరిస్థితినీ చక్కబెట్టాలని, ఈ సంతకాల సేకరణ ద్వారా భారత ప్రజల యొక్క మనోగతాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎన్నికల సంఘానికి తెలియజేస్తామని వారు అన్నారు. రాజ్యాంగబద్ధ , స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం వైఖరి భారత రాజ్యాంగానికి తీరని మచ్చ అని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇద్దరు కూడా నివసించలేని ఒక ఇంట్లో కర్ణాటకలో ఏకంగా 80 మంది పేరున ఓటర్ లిస్ట్ తయారు చేయడం, ఒకే వ్యక్తి రెండు లేదా మూడు రాష్ట్రాలలో ఓటు హక్కును కలిగి ఉండడం భారత ఎన్నికల సంఘం యొక్క దిగజారుడుతనానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఓట్ల చోరీతో ఏకంగా మూడుసార్లు గద్దెనెక్కిన బిజెపి పార్టీ భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని, భారత ప్రజాస్వామ్య సూత్రానికి ఇది తూట్లు పొడిచే ప్రక్రియ అని వెంటనే డిజిటల్ ఓటర్ల జాబితా తయారు చేసి భద్రపరచాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా మీడియా సమావేశంలో విలేకరులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి గారిని పోరుమామిళ్ల లో జరుగుతున్న రోడ్డు గురించి ఎందుకు మేడం రోడ్డుకు అనుమతి వచ్చినప్పుడు 90 అడవులు వెడల్పు అన్నారు మళ్లీ వైయస్సార్ ప్రభుత్వంలో దానిని 80 అడుగులు ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం మళ్లీ దానిని 80 అడుగుల నుంచి 72 అడుగులకు కుదించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించగా ఆమె మీడియా వారితో రోడ్డు సమస్య గురించి ఇంతకు ముందు కడపకు వచ్చినప్పుడు సీఎం గారికి లెటర్ రూపంలో పంపించాను అప్పుడు రోడ్డుపై స్పందించి రోడ్డు పనులు మొదలుపెట్టారు ఇప్పుడు కూడా రోడ్డు వెడల్పు లు ఎంత మేరా ఉంటే అంతమేరా పనులు చేసే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ప్రతిపక్ష పార్టీ పాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినందున కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రజలందరికీ ఇబ్బందులు కలగకుండా చేస్తామని వారు కూడా చర్యలు తీసుకోకపోతే చేసేంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాశినాయన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావల్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలసుబ్బయ్య, బుడిగి శ్రీనివాసులు, కార్యకర్తలు నాగరాజు, సోహెల్, ముజ్జు , సమీర్ ,రిజ్వాన్ , నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## గోపవరంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**బద్వేల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా గోపవరం మండలం గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు హాజరయ్యారు వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవ నీయులైన టువంటి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లాలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా కూడా ఆరోగ్యంగా ఉంటుందని మహిళల ఆరోగ్యం కొరకు మహిళ లో వచ్చు గర్భాశయా, నోట్ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ మొ " నిపుణులైన డాక్టర్లతో స్క్రీనింగ్ చేసి నివారణకు తోడ్పడుతారని,అదేవిధంగా రక్తపోటు షుగర్ వ్యాధి గుండె జబ్బులకు సంబంధించిన నిపుణులైన డాక్టర్ తో స్క్రీనింగ్ జరిపి,గర్భిణీ స్త్రీలు సేవలు చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ముమ్మరంగా జరిపి క్షయ వ్యాధితో నివారణ కోసం క్షయ వ్యాధి లక్షణాలున్న ప్రతి ఒక్కరు కూడా గళ్ళ పరీక్షలు చేపించుకోవాలని అదేవిధంగా కీటక జనని వ్యాధులైన మలేరియా డెంగు చికెన్ గున్యా జ్వరాలు నివారించాలని ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు అనంతరము ప్రతి స్టాల్ దర్శించి వైద్య సిబ్బందికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ వీ.మల్లేష్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ వెంకట సుమన్ డాక్టర్ శివలత దంత వైద్య నిపుణులు, అంగన్వాడి సూపర్వైజర్స్ అండ్ అంగన్వాడి కార్యకర్తలు బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గౌస్ బాషా, పబ్లిక్ హెల్త్ నర్స్, విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు

గుంతకల్లులో పలు దుకాణదారులతో ముచ్చటించిన గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

జిఎస్టి తగ్గింపుతో షాప్ యజమానులు, ప్రజలు హర్షం



**గుంతకల్లు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** నిరంతరం ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం నిత్యవసర ధరలతో పాటు మోటార్ వాహనాలు, వివిధ ఎలక్ట్రానిక్ ఇంకా మరెన్నో వస్తువులు తగ్గింపు చేసిందని ప్రజల మేలు కోసమే జీఎస్టీ తగ్గింపు చేసిందని, జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీగా మేలు జరుగుతుందని గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణ స్వామి కూటమి నాయకుల తో కలిసి పట్టణంలోని కూరగాయల మార్కెట్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేసిన చేశారు. జీఎస్టీ తగ్గింపుతో షాపు యజమాను లు, మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి పలు షాపులను సందర్శించిన భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు మేలు చేస్తామని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, మండల అధ్యక్షులు రామున్న చౌదరి, తలారి మస్తానప్ప ,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మాతృ నాయక్,లక్ష్మీనారాయణ, చికెన్ జగన్నాథ్, నందీశ్వర్, ఎన్.రవికుమార్,ఎన్.వీరేష్,కె.ఎల్. శ్రీనివాసులు,గుజిరి ఖాజా,ఎల్లప్ప,అంజి, బొట్టు కుల్లాయప్ప, టిడిపి మహిళా నాయకులు సరోజమ్మ, అంజలీదేవి మరియు బిజెపి నాయకులకు కొలిమి రామాంజనేయులు, జనసేన నాయకులు బండి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దిన్నెపాడు వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివ ప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండలో

పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిలి



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి )** లక్కిరెడ్డిపల్లెమండలం దిన్నెపాడు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండ కార్యక్రమం శనివారం పర్వత రెడ్డిగారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శివప్రతాప్ రెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, వలి, పటాన్ ఆయుబ్ ఖాన్, ఉప సర్పంచ్ రఫీ, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సిరాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బరాజు, గంగిరెడ్డి, దర్బార్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## కొత్త రేకులకుంట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**గోపవరం సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు గోపవరంమండలం కొత్త రేకలకుంటగ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గోపవరం మండల టిడిపి అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది ఆయన ఈ స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామంలో ఉండే అందరికీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న తీరును చూస్తుంటే మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారం లోకి వస్తుందని ప్రజల్లో నీ సంతోషం మే చూస్తుంటే తెలుస్తుంది రైతు భరోసా అయితేనేమి అలాగే మహిళా ఫ్రీ బస్సు పథకం. పింఛన్లు కొత్త స్మార్ట్ రేషన్ కార్డు అమ్మకు వందనం ఇలా సంక్షేమ పథకాలు ఒకటి తర్వాత ఒకటి ప్రజలు కు అందుతున్న అమలవుతున్న ఈ పథకాలు చూస్తుంటే ప్రజా క్షేత్రంలో కూటమి ప్రభుత్వం గెలిచి ఎత్తైన గెలుపు శిఖరం లాగా నిలుచుంది ఈ కూటమి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గెలుపు కు తిరుగు ఉండదు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గోపవరం మండల విఆర్ఓ. ఆర్ఐ . పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టి 2.0 ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు.




**సెప్టెంబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వరకు జిఎస్టి. 2.0 పై కమర్షియల్ టాక్సెస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన పెంపొందించే విధంగా ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ఫలాలను ప్రజలు మరియు వ్యాపారవేత్తలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. జీఎస్టీ తగ్గుదల వలన కొన్ని నిత్యాసర వస్తువులు మరియు వైద్య సేవలో మందులు విలువలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ తగ్గుదల వలన సేవింగ్స్ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు పడ్డారు. సుమారుగా ఆంధ్రప్రదేశ్లో 8000 కోట్ల రూపాయలు మేరా లబ్ధి చేకూరాలని ఉందని ఆయన అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుతల వలన చాలా వస్తువులపై విలువలు తగ్గనున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్ పిలుపునిచ్చారు.శనివారం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో కాకినాడ వాసన్ ఐ కేర్ సౌజన్యంతో గండే కాశీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కంటి వైద్య శిబిరాన్ని గండే కాశీ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గండే కాశీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడానికి కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని కంటి సమస్య ఉన్నవారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాశీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలతో పాటు బీపీ,షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు 200 మంది ఉచిత కంటి పరీక్షలు చేసుకోగా 36 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు గుర్తించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంటి చెల్లారావు, బేతాళ నారాయణమూర్తి బేతాళ వీరబాబు,గండే చల్లారావు,గండే రామలక్ష్మణమూర్తి,గండే తాతీలు, ఎరిగిరెడ్డి అప్పన్న,వాసన్ ఐ కేర్ మేనేజర్ పి స్వామి వందనం,డాక్టర్ రమేష్,టెక్నీషియన్ సాగర్,పి.ఆర్.ఓ నాగేంద్ర,స్థానిక ఆర్ఎంపీ వైద్యులు నైదాన రవి,శ్రీపతి రామకృష్ణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలు కొట్టేసిన నకిలీల ఆటకట్టించిన వేదయపాలెం .శ్రీనివాసరావు

**సెప్టెంబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** నకిలీ క్రైమ్ బ్రాంచ్ ని మరో కేటుగాడి ని అరెస్ట్ చేసి అసలు గుట్టు విప్పిన వేదాయపాలెం పోలీసులు నిందితులు రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన దేవెళ్ల సాయికృష్ణ,దేవెళ్ల పోలయ్య వారివద్ద నుండి కారు తో పాటు స్కూటీ లు, బుల్లెట్ బైక్ తో పలు వస్తువులు స్వాధీనం నెల్లూరు రూరల్ మండలము, న్యూ మిలిటరీ కాలనీ, 8వ వీధి నివాసి అయిన -1 ముద్దాయి, తాను క్రైమ్ బ్రాంచ్ (విజయవాడ) సి.ఐ. అని చెప్పుకుంటూ పోలీసు యూనిఫాం ధరించి మరికొంత మంది తో కలిసి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఫిర్యాది దారుడు మరియు మరికొందరి వద్ద నుండి మొత్తం రూ.51 లక్షలు ఆన్లైన్ లావాదేవీలు మరియు నగదు రూపంలో వసూలు చేసి, ఉద్యోగాలు ఇప్పించకుండా మరియు తీసుకున్న డబ్బులు ఉద్యోగాలుతిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతుండగా బాధితులకు అనుమానం వచ్చి విచారించగా అతను ప్రభుత్వ ఉద్యోగికాదని తెలిసి అతని వలన మోసపోయినట్లు గ్రహించి 24.09. 2025న ఉదయం 11.00 గంటలకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ నందు బాదితులు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదుచేసినట్టు తదుపరి జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల,



గారి ఆదేశాల మేరకు, నెల్లూరు టౌన్ . సింధుప్రియ పర్యవేక్షణలో, వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ . శ్రీనివాసరావు ఆధ్వర్యం లో . 2.2. -1814, ఎజ-2222, 2283, - 382, 850, 2693, 2703, 3204 -3046 , 25.09.2025 నెల్లూరు రూరల్ మండలం, తెలుగుగంగ ఆఫీస్ ఎదురు, రాయల్ రెసిడెన్సీ సమీపాన గల ప్రదేశం వద్ద అరెస్ట్ చేసి, ముద్దాయిల వద్ద నుండి ఈ క్రింద తెలిపిన వాటిని తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వధీనం చేసుకున్నరు. ముద్దాయి వివరములు: 1. దేవళ్ళ సాయి కృష్ణ, తండ్రి పేరు: పోలయ్య, వయసు: 28 సం, కులం వడ్డెర, రాయల్ రెసిడె న్స, 2 ఫ్లోర్, ఫ్లాట్ నెం. 101, తెలుగు గంగ ఆఫీస్ ఎదురుగా, నెల్లూరు రూరల్ మండలం, పంగిలి గ్రామము, రాపూరు మండలము, నెల్లూరు జిల్లా. 2. దేవళ్ళ పోలయ్య, తండ్రి పేరు: రామయ్య, వయసు: 51 సం కులం వడ్డెర, పంగిలి గ్రామము..

# శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో నవరాత్రుల్లో ఐదవ రోజు సంతాన లక్ష్మికి విశేషాలంకరణ,పూజలు

**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో గల శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయంలో శరన్నవరాత్రి ఐదవ రోజు సంతాన లక్ష్మికి విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారితేజ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు అష్టలక్ష్మి విశేష పూజ కార్యక్రమంలోఈరోజు సంతానలక్ష్మి విశేషంగా అమ్మవారికి ఉదయం 9 గంటలకు అభిషేకం అనంతరం 108 సార్లు శ్రీ సూక్త హెూమం నిర్వహించారు. తరువాత తీర్థ ప్రసాద వితరణ,సాయంకాలం 5:30కు సాామూహిక కుంకుమార్చన ప్రాకారోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వితరణ,దేవస్థానం నందు చెన్నకేశ స్వామి మాట్లాడుతూ ఈరోజు విశేషంగా సంతాన లక్ష్మి అమ్మవారికి అభిషేకం అలంకరణ శ్రీ సూక్త హెూమం నిర్వహించడం జరిగినది. సంతాన లక్ష్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సంతాన లక్ష్మి అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉబయదారులు లలిత/అజేష్ కుమార్,ప్రమిలమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన వితరణ,ఓంశాంతి ప్రసాద్ ఈ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఓం శాంతి ప్రసాద్ మాట్లాడు తూ అన్నదానం ఇప్పటికీ 965 రోజు భాగంగా భక్తాలు చాలామంది వచ్చి అన్న ప్రసా దాన్ని స్వీకరించడం జరిగింది.



అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నం ఉంటేనే సకల జీవకోటి జీవించగలవు,ఏ దానం చేసి నా ఇంత ఫలితాన్ని ఇవ్వదు ఒక్క అన్నదానం చేయడం వల్ల ఎంతో ఫలితం ఇస్తుంది తెలిపారు. భక్తాదులు మీ వంతు అన్నదానికి విరాళాలు అందించి లక్ష్మీనారాయణ స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నప్రసాద్ వితరణలో వంద లాది మంది వచ్చి అన్నప్రసాధన స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓం శాంతి ప్రసాద్,మల్లికార్జున స్వామి, శివరత్న,మురళి ఆనంద్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి బాలుడు ప్రాణాన్ని బలిగొన్న ప్రభుత్వ వైద్యుని పై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు హరిప్రసాద్ యాదవ్ వినతి

**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి ఐదేళ్ల బాలుడి నిండు ప్రాణాలు బలిగొన్నదళిత బాలుని మృతికి కారణమైన ఉరవకొండ ప్రభుత్వ వైద్యుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం ఆర్డిఓ కి గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.హరిప్రసాద్ యాదవ్, గుంతకల్లు సామాజిక కార్యకర్త డాక్టర్ ప్రభాకర్ ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూర్ మండలం,చాబాల గ్రామానికి చెందిన హరిజన కే.టీ రాజేష్,సరిత దంపతుల ఒక్కగానొక్క కుమారుడైన అహరోన్ కుమార్ అనే 5 ఏళ్ల బాలునికి,తీవ్ర జ్వరం,వాంతు లు కావడంతో గురువారం 25/09/2025న రాత్రి 11 గంటల సమయంలో ఉరవ కొండ పట్టణంలోని కమ్యూనిటీ ఆసుపత్రికి తీసుకుని వచ్చిన సందర్భంలో డ్యూటీ డాక్టర్ ఇస్మాయిల్ రోగులను పరీక్షించుకోకుండా రెస్ట్ రూమ్ లో సేద తీరుతూ,కేవలం ఫోన్ ద్వారా డ్యూటీ లో ఉన్న నర్సు లు ప్రియాంక మరియు అంజనల చేత నిర్లక్ష్య వైద్యం అందించడం వలన శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బాలుడు మృతి చెందాడు.ఆ బాలుని యొక్క మునుపు వైద్య,ఆరోగ్య వివర ములు ఏమి తెలుసుకోకుండా వైద్యం అందించడం వలన ఒక నిండు ప్రాణం బలిగొన్నారు.ఆ బాలుని యొక్క మృతి వివరములు అడుగగా





డాక్టర్ ఇస్మాయిల్ నిమోనియా వలన ఆ బాలుడు చనిపోయి ఉండొ చ్చు అని తల్లితండ్రులకు నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చా రు. మొదటగా ఆసుపత్రికి వచ్చిన వెంటనే బాలుడిని పరీక్షించి ఉంటే,బాలుని యొక్క ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు గమనించి, మెరుగైన వైద్యం కొరకు జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించి తగిన వైద్యం అందించి ఉంటే బాలుడు ప్రాణాలు కాపాడి ఉండొచ్చు.ఆ బాలుని మృతి పట్ల నిర్ల్యక్షం వహించిన వైద్యునిపై, పై అధికారుల చేత విచారణ జరిపించి,విచారణ నీరుగారకుండా మరియు ఇటు వంటివి పునరావృతం కాకుండా,వైద్యునిపై తీవ్ర చర్యలు తీసుకోవలసిందిగా హరి ప్రసాద్ యాదవ్ ఆర్డిఓను కోరారు.

# బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

- సంస్కారం లేని వ్యక్తిగా బాలకృష్ణ వ్యాఖ్యలు
- కోట్లాది ప్రజలకు మంచి చేసిన జగన్మోహన్ రెడ్డిని దుర్భాషలాడటం దారుణం
- అసెంబ్లీ వేదికగా చిరంజీవి , జగన్మోహన్ రెడ్డి లపై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు
- వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** కోట్లాది మంది ప్రజలకు మంచి చేసి ప్రజా సేవకునిగా , ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి హిందూపురం ఎమ్మెల్యే , సినీనటుడు బాలకృష్ణ అసెంబ్లీ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ,దీనికి బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ చేసిన అనుచిత వాక్యలను ఖండిస్తూ ఆమదాలవలస లో తన ఛాంబర్ వద్ద పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన చట్ట సభలను గౌరవించాల్సిన భాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల బాలకృష్ణ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరవపరచడమే అని పేర్కొన్నారు.చిరంజీవిని కామినేని శ్రీనివాస్ పొగిడితే బాలకృష్ణ



ఉండలేకపోయాడని ,సైకో బుద్దులు , సైకో ఆలోచనలు బాలకృష్ణవే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సినీ నటులను తాడేపల్లికి పిలిచి జగన్ అవమానించాడని చెప్పడం అవాస్తవమన్నారు. సొంత అన్నలా చిరంజీవిని జగన్ చూసుకున్నారని ,చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ సినీ ఇండస్ట్రీ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారనన్నారు. వైఎస్ జగన్ , చిరంజీవి ఇద్దరూ ఎదట వ్యక్తులను గౌరవించే వారని ,ఎవరికి తక్కువ చేసి మాట్లాడే స్వభావం వారికి లేదన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క పథకానికి అయినా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ఆ ఆలోచన కూడా కనీసం వచ్చి ఉండదని ఎద్దేవా చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ ను గౌరవిస్తూ ఒక జిల్లాకు పేరు పెట్టిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. సభా పద్ధతులను ఉల్లంఘించి అనుచిత వాక్యలు చేసిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకు లేదు:

వైకాపా యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్



**గుంతకల్లు సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు లేదని వైకాపా యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసీత్ అన్నారు. శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త,మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామి రెడ్డి ఆదేశాల మేరకు వెంకట రామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో యువజన విభాగం నాయకుల సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్మోహన్ రెడ్డి పైన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం.సభలో లేని మాజీ ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని ఉద్దేశించి నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను యువజన విభాగం తరపున ఖండిస్తున్నామన్నారు .చిరంజీవి లేదా చంద్రబాబుతో విభేదా లు ఉంటే వాళ్లతోనే బాలకృష్ణ తేల్చుకోవాలి తప్ప వైయస్ జగన్మోహన్ రెడ్డి గ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదు అన్నారు.ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు ఫయాజ్ భాష, మండల ఉపాధ్యక్షులు కసాపురం గోవిందు,పట్టణ కార్యదర్శి మహబూబ్ బాషా (రాఖీ), సహాయ కార్యదర్శి షేక్ జాఫర్,అనిల్ కుమార్,యువ జన నాయకులు జీలన్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను తరలించండి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో రోజురోజుకు కుక్కలు పెట్రోగిపోయి చాలామందికి ఇబ్బందులకు అరికట్టి వీధి కుక్కలు దాడిలో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వినంతి పత్రం సమర్పించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో నాగిరెడ్డి కాలనీ నందు శనివారం ఒకే రోజు 8 మంది పిల్లలకు కాటు వేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో తల్లిదండ్రుల లబోదిబో పోమంటున్నారు ఈ విషయమై డాక్టర్ దగ్గరికి జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కాటు వేసిన పిల్లలకి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలంటారు అలాగే మీరు కూడా ఎలాగైనా పామిడి పట్టణంలో వీధి కుక్కలు వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి ఎలాగైనా పంచాయతీ కార్యాలయ వారు స్పందించి ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్షావలి,సంయుక్త కార్యదర్శి లాల్ స్వామి, పార్టీ నాయకులు వడ్డే రాము కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్,జమీర్, సూర్య, కాజా, లక్ష్మణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## గాంధీనగర్ సచివాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**బద్వేల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను బద్వేల్ పట్టణం గాంధీనగర్ సచివాలయ ఉద్యోగులు వీఆర్వో శ్రీకాంత్ రెడ్డి, అడ్మిన్ సెక్రటరీ ఖలీల్ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి లబ్దిదారునికి సచివాలయఉద్యోగు లు డీలర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీచేస్తారన్నారు. ఎవరైనా వీరు వచ్చినప్పుడు ఇంటిలో లేకుండా బయటకు వెళ్లి ఉంటే మిగిలిన కార్డులు డీలర్ దగ్గర ఉంటాయని అక్కడవ్రేలిముద్ర వేసితీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీకాంత్ రెడ్డి, అడ్మిన్ సెక్రటరీ ఖలీల్ తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున పోటెత్తిన భక్తజనం

ఆలయ అర్చకులు శంకరమంచి. వెంకట్రామశర్మ,



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 27** ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయదశమి సందర్భంగా తెల్లవారుజామున 5 గంటల నుండి పోటెత్తిన భక్తజనం స్వామివారికి జరిగిన కంకర్యములు పంచామృత అభిషేకము సుగంధ ద్రవ్య స్వప్న అభిషేకము గంధాభిషేకము పుష్పాభిషేకము పంచ హారతులు స్వామివారికి ఇచ్చారు. అనంతరం స్వామివారి - దివ్యదర్శనం భక్తులకు కల్పించారు. అనంతరం 11 గంటల నుండి స్వామివారి ఉచిత కల్యాణాలు అభిరామ్ ఆధ్వర్యంలో జరుపబడింది. అనంతరం 12 గంటలకి భక్తుల సహ కారంతో అన్న సమారాధన తెలుపబడింది కావున భక్తు లందరూ స్వామివారి దర్శించుకోవలసిందిగా కోరుచున్నాము ప్రతి శనివారం స్వామివారికి ఉచిత కల్యాణాలు జరుపడ తాయని, ఆలయ అర్చకులు శంకరమంచి. వెంకట్రామశర్మ, తెలిపారు. కల్యాణం చేయించుకునేవారు ఆలయ కమిటీ వారిని సంప్రదించలని ఆలయ అర్చకులు తెలిపారు.

# జి.కొండూరులో....లలితా త్రిపుర సుందరి దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు






**జి.కొండూరు:(సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామంలో.... వాగు అవతల వినాయకుడి సమీపంలో దసరా మహోత్సవాలలో భాగంగా జి కొండూరు గ్రామానికి చెందిన అమ్మవారి సేవా కమిటీ ఆధ్వర్యంలో.. ..నెల కొల్పిన అమ్మవారు! శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చింది.అలాగే భక్తులు భక్తి-శ్రద్ధతో అమ్మవారికి పూజలు చేసుకుంటూ అమ్మవారిని స్వరిస్తున్నారు. అలాగే అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో సేవిస్తే సర్వ విధ సౌభాగ్యాలు సిద్ధిస్తాయని, అత్యున్నత స్థితి లభిస్తుందని,ప్రకృతి శక్తికి ప్రతీక లలితాదేవి అని మన చుట్టూ ఉండే పాంపభౌతికశకే లలితా పంచభూతాలన్నీ ఒకదానిలో ఒకటిగా ఇమిడి ఉన్నాయని, శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే ఐదు తన్మాత్రల ద్వారా ఒకదానిలో ఒకటి చొచ్చుకొని ఉన్నాయని,ఇన్నిటిలోను ఉండే శక్తి మరొకటి ఉందని,ఆ శక్తినే లలితగా భావన చేసే సంప్రదాయం భారతీయులది సాక్షత్తూ శ్రీలక్ష్మి, సరస్వతీదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తుండగా... చిరుమంద హాసంతో చెరుగడను చేతపట్టుకుని.. పరమశివుని వక్షస్థలంపై కూర్చుకున్న అమ్మవారిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, అమ్మవారి ఉపాసన వ్యక్తిలో సౌమ్యత్వాన్ని పెంచుతుందని పూజారి తెలిపారు. ఈ సందర్భంగా నే జి.కొండూరు గ్రామానికి చెందిన అమ్మవారి సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.....దసరా మహోత్సవంలో ఒకటో తారీఖున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని,అలాగే రెండో తారీఖున అమ్మవారు ఊరోగింపు కార్యక్రమం ఘనంగా జరుగుతుందని,కావున యావద భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుతున్నట్టు అమ్మవారి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆమదాలవలస రైల్వే స్టేషన్ మీదుగా అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్







- జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఒరిస్సా లో బ్రహ్మాపూర్ నుండి గుజరాత్ లోని ఉద్నా వరకు రైలు సేవలు
- పేద , మధ్య తరగతికి మెరుగైన సేవలు అందించే దిశగా కేంద్ర ప్రభుత్వ చర్యలు
- జిల్లాకు వందే భారత్ రైలు తీసుకువచ్చాం
- శ్రీకాకుళం స్టేషన్ లో మరిన్ని ట్రైన్లు ఆగేలా చూస్తాం
- శ్రీకాకుళం నుండి నేరుగా తిరుపతికి రైలు తీసుకువస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస రైల్వే స్టేషన్ లో కొత్తగా వేసిన అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా కలెక్టర్ సప్నల్ దినకర్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఒడిశా ,గుజరాత్ లను కలుపుతూ ఈ రైలు ఆంధ్ర ప్రదేశ్ మీదుగా వెళ్లనుంది. ఒడిశా లోని బ్రహ్మాపుర నుండి గుజరాత్ లోని ఉద్నా వరకు ఈ రైలు తన సేవలను ప్రయాణికులకు అందించనుంది. ఇందులో భాగంగా ఆమదాలవలస రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లడంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పేద ,మధ్య తరగతికి మెరుగైన ప్రయాణం అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.ఏ ప్రాంతం అబివృద్ధి చెందాలన్నా ఆ ప్రాంతంలో రోడ్లు,ఎయిర్ పోర్ట్, రహదారులు, ఉండాలన్నారు.శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం ,రైల్వేస్టేషన్ కోసం నేను అన్ని విదాలుగా కృషి చేస్తున్నానన్నారు.అమృత బారత్ ట్రైన్ పలాస,ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్డు ) ఆల్ట్ ఉంటటం మన అదృష్టనన్నారు. అమృత బారత్ ట్రైన్ మన జిల్లా మీదగా వెళ్లేందుకు రైల్వే అదికారులతో మాట్లాడి ఆల్ట్ వచ్చేలా చేశానన్నారు. శ్రీకాకుళం నుండి హైదరాబాద్, తిరుపతి, అన్ని నగరాలకు ఆమదాలవలస నుండే ట్రైన్ బయలుదేరాలని అదే నా చిరకాల కోరిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వివేకా నంద,రైల్వే శాఖ అధికారులు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# సమస్యల పరిస్కారం కోరుతూ జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేత

మహిళా పంచాయతీ కార్యదర్శులకు పని సమయంలో సడలింపు నివ్వాలి.

**పాలకొల్లు సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి :** గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు అయినటువంటి,త్రాగునీరు,పారిశుద్ధ్యం నిర్వహణ వీధిలైట్లు, గ్రామంలో పరిశుభ్రత వంటి ఎన్నో ముఖ్యమైన అవసరాలను పంచాయితీ కార్యదర్శులు పనితీరు లేకుండా ఊహించుకోవడం కూడా కష్టం. పంచాయతీ కార్యదర్శులు తమ సొంత కుటుంబ అవసరాలను సైతం పక్కనపెట్టి తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి గ్రామ అభివృద్ధికై వారు పాటుపడే విధానం అమోఘం, నేటి రోజుల్లో అలాంటి పంచాయతీ కార్యదర్శిలపై మోయలేని పని భారాన్ని ప్రభుత్వం మోపి వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. పంచాయతీ కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులపై రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పంచాయతీ కార్యదర్శులు తమ నిరసనలు ఎన్నో తెలియజేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నమాట ముమ్మాటికి వాస్తవం.ఇదిలా ఉంచితే పశ్చిమగోదావరి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పను ముఖ్యమైన సమస్యల పరిస్కారం కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పాల శారద శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పశ్చిమగోదావరి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు కొంతమంది ఏకమై జిల్లా పంచాయతీ అధికారి ( డిపిఓ ) ఎన్ రామనాథరెడ్డికి పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున వినతి పత్రాన్ని అందించి కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శారద శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శులు పనిచేయవలసి ఉందని అయితే మహిళలను దృష్టిలో పెట్టుకుని మహిళా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గుర్తించి పని వేళల్లో కొంత సడలింపు ఇవ్వవలసినదిగా కోరుతున్నామని, మోయలేని పని భారాన్ని మాపై మోపి అధికమైన ఒత్తిడికి గురి చేసి అనారోగ్యాలు పాలయ్యే దుస్థితిని తొలగించవలసినదిగా కోరుతున్నామని తెలిపారు.అలాగే



వినతిపత్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి, సమస్యలు ,ఇబ్బందులు పై పని వేళల విషయ మైమహిళపంచాయితీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు పై జిల్లా గ్రామపంచాయతీ అధికారి వారికి అర్థమయ్యే రీతిలో వినతిపత్రం అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దేవాబత్తుల నాగదేవి,కోశాధికారి సుంకర వెంకటేష్,జిల్లా కార్యవర్గం నాయకులు నాయుడు,వి ఎన్ కళ్యాణి,పి.వీర్రాజు , సుబ్బారావు, సునీత దేవి,మండల కార్యవర్గం,పంచాయతీ కార్యదర్శులు ఎన్ పనింద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతో అవసరం

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతోగానో దోహదపడుతుందని జిల్లా నాన్ పామ్ ఏపిఎం, పి. విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మహిళలకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు బ్యాంకు రుణాలను తీసుకుని వివిధ వ్యాపారాలు నిర్వహించి, మహిళా ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా, మహిళా వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. తీసుకున్న రుణాలను వాయిదాల రూపంలో బ్యాంకులకు తిరిగి సక్రమంగా చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్, ఎస్ సత్య,సి సి లు బుల్లియ్య, లోవరాజు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయమునకు ఏసీ బహూకరించిన భక్తుడు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 27** పోలవరం మండలం లో వెంచేసియున్నా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయమునకు ఏసీ బహూకరించిన వారు రాజమండ్రి చెందిన దంపతులు వారికి అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని పైడిపల్లి. పణికుమార్ శర్మ కోరుచున్నారు. ఈ కార్యక్రమం లో పోలవరం ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్'



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 27** మహిళల ఆరోగ్యం కోసమే 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట పీహెచ్సీ వైద్యాధికారి నిఖిల్ అన్నారు. మండలంలోని ఎల్ ఎన్ డి పేట గ్రామంలో శనివారం నిర్వహించిన శిబిరాన్ని కూటమి నాయకులు గుబ్బ రాంబాబు, ఇళ్ళ. సత్యనారాయణ, బొరగం వెంకటలక్ష్మి, గంట. శ్రీను, దాకే. సుబ్బారావు,స్థానిక నాయకులు ప్రారంబించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి నిఖిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మండల యువతకు విద్యార్థిని జ్యోతి ఆదర్శం:

టిడిపి మండల కన్వీనర్ కాశీంవలి

జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టుకు ఎంపిక



**నందవరం ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 27):** మండల యువతకు విద్యార్థిని జ్యోతి ఆదర్శమని టిడిపి మండల కన్వీనర్ కాశీంవలి తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు జరిగిన క్రీడలలో నందవరం మండలానికి చెందిన విద్యార్థిని జ్యోతి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి మహిళల ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో జరిగే రాష్ట్ర ఫుట్బాల్ టీం ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.జాతీయస్థాయి పోటీలో ప్రతిభ కనపర్చాలని ఆమెకు తెలిపారు.నీ విజయం కోసం మండల ప్రజలు ఎదురుచూస్తున్నారని,మా ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆర్థిక సహాయం అందించారు.మీ క్రీడాభివృద్ధికి పార్టీ తరఫున సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.విద్యార్థిని,విద్యార్థులు జ్యోతిని ఆదర్శంగా తీసుకొని క్రీడలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఆల్ఫా రాజు, ఎమ్మిగనూరు టిడిపి అధ్యక్షులు మహేష్, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన:

జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు పుష్పవతి



**నందవరం ప్రజా జ్యోతి (సెప్టెంబర్27):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బి విజయ నాగేశ్వర్ రెడ్డి గారు ఆదేశాల మేరకు నందవరం హెడ్ క్వార్టర్ లో రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన తాసిల్దారు, డిప్యూటీ తాసిల్దారు ఆర్ ఐ వీఆర్వో సమక్షంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్య క్షురాలు పుష్పవతి,బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ల చిన్న రాముడు గ్రామ కమిటీ అధ్యక్షులు భీమశంకర్ మరియు నందవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖాసీం వలి, ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి:



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 27):** పట్టణంలో మైనార్టీ కాలనీలో సీపీఐ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా మైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ, వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆ కాలనీ ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన మైనార్టీల సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్, క్యూ ఆర్ కోడ్, పోస్టర్ ఆవిష్కరణ

**బాపట్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున ఆదేశాల మేరకు బాపట్ల రథం బజార్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం డిజిటల్ బుక్, క్యూ ఆర్ కోడ్, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులుప్రజలను అధికారులు, ఇతర పార్టీకి చెందిన నాయకులు ఇబ్బంది పెట్టిన సందర్భాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ బుక్, క్యూ ఆర్ కోడ్ ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను ఈ సాంకేతిక వేదికలో సేకరిస్తామని, ఎవరి పేరుతో ఫిర్యాదు నమోదు అయితే ఆ వివరాలు భద్రపరుస్తామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టపరంగా విచారణ చేసి, నిర్దోషులైన ప్రజలను, కార్యకర్తలను వేధించిన




అధికారులను, నాయకులను చట్టం ముందు నిలబెట్టి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు . ఈ సాంకేతిక చర్య ద్వారా కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం జరిగే మార్గం సుగమం అవుతుందని, ఇందుకు వైసిపి కట్టుబడి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరి, పట్టణాధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, యువజన నాయకుడు సిహెచ్ చెంచయ్య, మండల అధ్యక్షుడు ఎం కొండల్ రెడ్డి, వడ్డె మొక్కల డేవిడ్, జోగి రాజా, జాల్ రెడ్డి, బడుగు ప్రకాష్,నక్క వీరారెడ్డి, పిట్టు శ్రీనివాసరెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి, సముద్రాలు గౌడ్, అడె కేథరిన్ రాజ్, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగులకి ప్రభుత్వం తక్షణమే పీఆర్సి ని చెల్లించాలి

**తాళ్లపూడి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే 12వ పీఆర్సీ – పేరివి జన్ కమిషన్) ను నియమిం చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీ ఈఏ) డిమాండ్ చేసింది. తూ ర్పుగోదావరి జిల్లాలోని తాళ్ల పూడి మండలం అన్నదేవరపే ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స మావేశమందిరం లో ఏపీజీ ఈఏ రాష్ట్ర పిలుపులో భాగం గా నిర్వహించిన "రండి టీ తా గుతూ మాట్లాడుకుందాం" కా ర్యక్రమంలో కొన్ని డిమాండ్‌ల ను ను వెల్లడించారు.?ఈ సంద ర్భంగా ఏపీజీఈఏ జిల్లా అధ్య క్షుడు పి. గిరిప్రసాద్ వర్మ మా ట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇ ప్పటివ రకు 15 పీఆర్సీలు ఇ వ్వాల్సి ఉన్నా, కేవలం 11 పీఆర్సీలు మాత్రమే విడుదల చేయడం అన్యాయమని అ న్నారు. కనీసం 12వ పీఆర్సీకి కూడా కమిషన్ నియమించ కపోవడం ఆందోళనకరమని, ఈ విషయంలో ఏపీజీఈఏ ఉద్యోగుల పక్షాన పోరాడుతుం దని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లిం చాల్సిన రూ. 25 వేల కోట్లను వెంటనే విడుదల చేయడానికి తగిన కార్యాచరణ ప్రకటించా లని ఆయన కోరారు.? కొన్ని ప్ర ధాన డిమాండ్లును ?ప్రస్తావిం చారు రాష్ట్రంలో ఉన్న సచివా లయ ఉద్యోగులకు తగిన రక్ష ణ కల్పించాలని, అం బేడ్కర్ కోనసీమ జిల్లాలో విధులు ని ర్వర్తిస్తున్న ఏఎన్ఎంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖం డించారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని



అరెస్ట్ చే యాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్చలు జరపాలని, పెండింగ్‌లో ఉన్న డి.ఏ. బకాయిలను విడుదల చేయా లని కొవ్వూరు తాలూ కా శాఖ కార్యదర్శి పి. అమరా వతి డి మాండ్ చేశారు. అలాగే?ఆర్టీసీ ఉద్యోగులకు ఆటోమేటి క్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను అమలు చేయాలన్నారు?.ప్రభు త్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు? వైద్య, ఆ రోగ్య రంగాల ఉద్యోగులకు చె ల్లించాల్సిన అలవెన్సులు వెం టనే విడుదల చేసి, ఖాళీగా ఉ న్న పోస్టులను భర్తీ చేయాల న్నారు.?ఈ కార్యక్రమంలో ఏపీ జీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆ ర్. సూర్యనారాయణ రూపొం దించిన పీఆర్సీ విధానం, ఏపీ జీఈఏ వైఖరి, అలాగే ప్రభు త్వం చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్ల చెల్లింపుల గురించిన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం కొవ్వూరు తాలూకా శాఖ నాయకులు ఎం. కృపావ రం వందన సమర్పణ చేశారు. ఈ కార్య క్రమంలో తాళ్లపూడి మండలం లోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొ న్నారు

# తిరుమాలిలో బోనాల జాతరలో పాల్గొన్న జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి






**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో దేవీ నవరాత్రి పూజా కార్యక్రమాలలో జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసిన క్రాంతికి గ్రామ జనసేన నాయకులు కోరుకొండ అప్పారావు,మాగాపు రాజా ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. దసరా నవరాత్రి మహోత్సవాలలో ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి చీర, జాకెట్ సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్త జన సందోహంతో బోనాల జాతర కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నుండి భాజా భజంత్రీలతో,వేదమంత్రాలతో బోనాలు ఎత్తుకుని గ్రామ పురవీధుల్లో ఊరేగారు. భక్తి శ్రద్దలతో ఉదయం నుండి ఉపవాస దీక్షతో ఏకధాటిగా ఎత్తిన బోనాలను మోస్తున్న భక్తులు ఊరేగింపుగా వెళ్లడంతో తిరుమాలి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించికోంది. ఈ సందర్భంగా బార్లపూడి క్రాంతి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో,సుఖసంతోషాలతో జీవించేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్నీడి సురేష్ కుమార్, బోస్ రాజు,దొడ్డా బుజ్జి,వలవల నాని,సిద్ధా శివ తదితరులు పాల్గొన్నారు

# బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







**బాపట్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శనివారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ,ఏపీటీడీసీ,చైర్మన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు .ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ప్రత్యేకంగా హాజరై ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపట్ల మండలంలోని పాండురంగపురం గ్రామ సమీపంలో సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ గోల్డెన్ సాండ్ రిసార్ట్ పర్యాటకులకు ఆధునిక సదుపాయాలతో, విశ్రాంతి, వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలకు అనుకూలంగా తీర్చిదిద్దబడింది. ఈ రిసార్ట్ ఏర్పాటుతో బాపట్లకు పర్యాటక కేంద్రంగా మరింత గుర్తింపు లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు నరేంద్ర వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి, డిఆర్ఓ,మరియు జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్‌డీఓ పి. గ్లోరియా, తహసీల్దార్ సలీమా తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు, ఆధునిక రిసార్టులు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా నిలబెడతా యని తెలిపారు.

## 8వ రాష్ట్రీయ పోషణ మాసం

**ఆరోగ్య రక్షణే లక్ష్యం : సిడిపిఓ సఫరున్నీసా బేగం**



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్( సెప్టెంబర్ 27) :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సఫరున్నీసా బేగం శనివారం తెలిపారు. ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ సఫరున్నీసా బేగం మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్థూలకాయ నివారణ, చక్కెర,నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు. పోషకాహార భద్రత ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్య రక్షణే లక్ష్యమని, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని బాల్య దశ సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పౌష్టిక ఆహారంపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. శిశుపోషణకు బలమైన పునాదివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సుచరిత,నాగలక్ష్మి,నీలమ్మ,గురు శేఖరమ్మ, మహాదేవి, ప్రీతి, సుధావతి, సురేఖ మరియు హాలహర్వి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**ఎస్సై రామకృష్ణ**



**తాళ్లపూడి, సెప్టెంబర్27,ప్రజాజ్యోతి న్యూస్** గ్రామాలలో ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధులను మరియు తాళాలు వేసి ఉన్న ఇళ్లను దొం గలు టార్గెట్ చేస్తున్నారని తాళ్ల పూడి ఎస్సై టి. రామకృష్ణ అ న్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండల పరి ధిలో మీ మీ గ్రామ శివారులలో అనుమానిత (కొత్త) వ్యక్తులు ఎవరైనా రాత్రి పూట తిరుగు తూ కనిపిస్తే వెంటనే పోలీసు స్టేషన్ కి తెలియపరచాలని పో లీస్ శాఖ 24 గంటలు అందు బాటులో ఉంటుందని అన్నా రు. అంతేకాకుండా ఇంటికి తా ళం వేసి దూర ప్రయాణాలు చేసేవారు కూడా తప్పకుండా పోలీస్ స్టేషన్లో తెలియపరచాల ని అన్నారు. రాత్రి వేళల్లో వా హనాలను క్షుణ్ణంగా తనిఖీ చే యడం జరుగుతుందని అన్నా రు. గ్రామ ప్రజలు ఎప్పటిక ప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు అ మర్చుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు

## త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి గ్రామపంచాయతీ పరిధి లో ప్రజలకు త్రాగునీరు ఇబ్బం ది లేకుండా ఈవోపీఆర్డి పంచాయతీ కార్యదర్శి వీరన్న చర్యలు చేపట్టా రు ప్రస్తుతం గ్రామంలో నీటి ఎద్దడి లేకున్నా రాబోయే రోజులలో త్రాగు నీటికి ఎటువంటి ఇ బ్బంది కలగకుం డా నీరు అందించే మోటార్లు ఒక్కొ క్కసారి ఇబ్బంది పెట్టిన ఎడల ఒక ట్యాంకు నుండి వేరొక ట్యాంకు అను సంధానం చేయడం జరుగుతుందని తద్వారా ఇటు నుండి అటు,అటు నుండి ఇటు తాగునీరు పంపే విధం గా చర్యలు తీసుకోవడం జరుగు తుందని. త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ముంద స్తు చర్యలు చేపట్టామని ఈవోపీఆ ర్డి వీరన్న తెలియజేశారు

## వైభవంగా అమ్మవారికి కుంకు మ పూజ



**తాళ్లపూడి సెప్టెంబర్ 27,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూ డి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేతసుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి వద్ద దసరా మహోత్సవా లు అంగరంగ వైభవంగా జరు గుతున్నాయి. దానిలో భాగంగా సుబ్రమణ్య స్వామి గుడి వద్ద శు క్రవారం అమ్మవారి సాము హిక కుంకుమ పూజ నిర్వహిం చారు. అధికసంఖ్యలో మహిళ లు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవీనవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులుబొర్రా .వెంకటేష్, గుర్రాల .సత్యనారాయణ, సిద్ధన. జయకృష్ణ,నామా .దొరబాబు, మండిగ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రిచ్ ధాగా ఫ్యాషన్ షో రూమ్ ప్రారంభం



**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 27** కర్నూల్ నగరంలో బిర్లా కాంపౌండ్ రిచ్ దాగా ఫ్యాషన్ షో రూమ్ సంస్థను స్థానిక ఇన్చార్జి లక్ష్మి శనివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మెయిన్స్ వేర్, కిడ్స్ వేర్, ఉమెన్స్ వేర్ దుస్తులు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు .ప్రారంభం రోజు 50 శాతం డిస్కౌంట్తో ప్రత్యేక ఆఫర్ కింద దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . ఈ సంస్థ మార్కెట్ అనుగుణంగా అందరూ మించే డిజైన్లతో దుస్తులు పంపిణీ చేస్తామని లక్ష్మి తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం. ఖాజా బేగ్ కు సేవా రత్న అవార్డు




**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 27** కర్నూలు జిల్లా తుగ్గలి మండలము రామలింగయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.ఖాజభేగ్ కు మ్యాజిక్ బుక్ ఆఫ్ ఇండియా, ఫరిదాబాద్, హర్యానా సంస్థ వారు"సేవా రత్న" అవార్డు ను ప్రధానం చేసారు. అవార్డు గ్రహీతను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు, ఆయన తాను పనిచేసిన తాను పనిచేసిన ప్రతిచోట ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడని ఇప్పటివరకు ఎన్నో అవార్డులను అందుకున్నాడని ఆయన ఇలాంటి మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం






**విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో**

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 27** కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక సిఆర్ భవన్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ కర్నూల్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కర్నూల్ కిమ్స్ హాస్పటల్ సీఈవో డాక్టర్ సునీల్ కుమార్ గారులి,రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్యలి గారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ సునీల్ కుమార్, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య లు మాట్లాడుతూ నేడు సమాజంలో కెరీరిజం పెరిగిపోతున్న తరుణంలో సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధనలో అసమానతలు లేని సమాజం కోసం ఏఐవైఎఫ్ గా ఉద్యమించడమే కాకుండా నిత్యం నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తూ అత్యవసర సమయాలలో రక్తం లేకుండా ఎవరు ప్రాణాలు కోల్పోకూడదు అనే దృఢ సంకల్పంతో రక్తదాన శిబిరం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు ఏఐవైఎఫ్ పిలుపు అందుకొని యువకులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన చేయడం సమాజం పట్ల యువతకు ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని వారు కొనియాడారు మునెప్ప రామకృష్ణారెడ్డి శ్రీనివాసులులి మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులోనే భారతదేశ విముక్తి కోసం ఉరితాడు వర్ణమాలగా స్వీకరించి ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో పెరిగిపోతున్న అసమానతలకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి కార్పొరేట్ సంస్థల దోపిడీ నుండి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు, నేడు స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర ఉద్యమ నాయకులను అవమానపరిచే విధంగా వ్యవహరించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పుతుందని దీనికి వ్యతిరేకంగా సర్దార్ భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో ఏఐవైఎఫ్ సమరశీల పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజర్ ఆనంద్ కర్నూల్ సర్వజన వైద్యశాల బ్లడ్ కౌన్సిలర్ కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు సి మహేష్ డి శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య, అంజిత్, రాజు నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు కృష్ణ, చంటి, శ్రీకాంత్, రాజశేఖర్ శివాజీ,కళాఖర్, అఖిల్, వీరయ్య, రాజ్ కుమార్, రసూల్, ప్రభాకర్, హుస్సేన్ భాష, గౌస్, రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి, శ్రావణి, నగర నాయకురాలు ధనలక్ష్మి, పావని, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేశు, నగర నాయకులు రామంజి, కృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, డప్పు మాణిక్యం సిపిఐ నగర నాయకులు రామాంజనేయులు గౌడ్, ప్రసాదు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లలిత త్రిపుర సుందరి మాత గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ భువన గాయత్రి మాత



(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 27 కర్నూలు జిల్లా వెల్దుర్తి శ్రీ గాయత్రీ శక్తి పీఠం లో అమ్మ వారి నవరాత్రుల సందర్భంగా ఆరవరోజు శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మ వారి అలంకారంలో శ్రీ భువన గాయత్రీ మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారి కి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు ,గాయత్రీ హెూమం ,శ్రీ భువన గాయత్రీ ఆలయ నిర్వాహకులు , శక్తీ పీఠం పీఠాధిపతులు శ్రీ బాల కృష్ణ ఆచారి స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ భువన గాయత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీమతి లక్ష్మి సరోజ, ఫౌండేషన్ అధ్యక్షుడు జూలకంటి రఘునాథ్ రెడ్డి,ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి హరి సింహనాయుడు , ట్రెజర్ ఐరన్ షాప్ రాము, సభ్యులు రమణాచలం,హరినాథ్ ఆచారి, జగదీష్, రామాంజనేయులు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత స్వయం ప్రభ మరియు భక్తులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు.**

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**



**(ప్రజాజ్యోతి న్యూస్)కర్నూలు సెప్టెంబరు 27** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహణ





**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి, అన్నమయ్య జిల్లా: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కెరియర్ గైడెన్స్ కోసం ప్రత్యేక ఇండక్షన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా డాక్టర్. మహేష్ పవన్ సాతవల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని హాజరైనవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంబీఏ విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కాదు, అది భవిష్యత్తుకు మార్గదర్శకం. మేనేజ్మెంట్ కోర్సు ద్వారా లీడర్‌షిప్, సమస్యల పరిష్కారం, వ్యాపార అవగాహన, టీమ్ వర్క్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. భవిష్యత్తు కెరీర్‌లో విజయానికి ఇవి కీలకం" అని పేర్కొన్నారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ ఇండక్షన్ ప్రోగ్రాం లక్ష్యంవిద్యార్థులలోఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారిని కోర్సు నిర్మాణం, అకడమిక్ షెడ్యూల్, ఇంటర్న్‌షిప్స్, పరిశ్రమ అవకాశాలపై అవగాహన కల్పించడం. విద్యార్థులు క్లాస్‌రూమ్ లెర్నింగ్‌తో పాటు ప్రాక్టికల్ అనుభవం పొందాలి" అని సూచించారు.ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ, "నేటి మేనేజ్మెంట్ విద్యార్థులు కేవలం పుస్తకాల చదువుతో ఆగిపోకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీస్, డిజిటల్ టూల్స్ వాడకం, ఆంత్రప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. కళాశాల తరపున వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇండస్ట్రియల్ విజిట్స్, లైవ్ ప్రాజెక్టులు అందుబాటులో ఉంటాయి" అని వివరించారు.సీనియర్ ప్రొఫెసర్లు విద్యార్థులను ప్రేరేపిస్తూ, మేనేజ్మెంట్ కోర్సును కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, స్టార్టప్ ఐడియాస్, కొత్త ఆవిష్కరణలు, వ్యక్తిత్వ వికాసంలో అవకాశాలను వినియోగించుకోవాలని కొత్త విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు**



**చిన్నమండెం సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** చిన్నమండెం మండలంలోని బస్టాండ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి గారి పుట్టినరోజును పురస్కరించుకొని మండల టీడీపీ అధ్యక్షులు మూగి రెడ్డప్ప ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన మండల గ్రామ అధ్యక్షులు మరియు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు మూగి రెడ్డెప్ప, గ్రామ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్,కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రియాజ్, శివప్రసాద్ చిన్నరెడ్డి ,శ్రీనాథ్, గని, మహమ్మద్, మోహన్, చింది, సాబీర్, అంజి, జాబిహుల్ల,కదిర్,సుదర్శన్ రెడ్డి,రమణ, హెూటల్ శ్రీను,మరియు చిన్నమండెం మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# రానున్న రోజుల్లో కార్యకర్తలకే పెద్దపీట

**సదుం మండలం యర్రాతివారిపల్లె లో జరిగిన పుంగనూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి**




**పుంగనూరు సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే పెద్దపీట వేయనుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సదుం మండలం యర్రాతివారిపల్లె లోమాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన పుంగనూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తమకు ఆదర్శమన్నారు. కార్యకర్తలు,నాయకులను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి లు గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. వారు పుంగనూరు ను అభివృద్ధిలో రోల్ మోడల్ గా అభివృద్ధి చేశారన్నారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుని, వైఎస్ జగన్ ను మరిసారి సీఎం ను చేసుకునేందుకు ప్రతి ఒక్కరమూ సైనికుల్లా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జలరామకృష్ణరెడ్డి , అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి. అమరనాథ్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన. కరుణాకర్ రెడ్డి ,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల. రామచంద్రారెడ్డి ,కోడూరు శాసన సభ్యులు శ్రీనివాసులు , మదనపల్లి ఇంచార్జి నిస్సార్ అహ్మద్ , చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప,పుంగనూరు నేతలుశ్రీనాధ రెడ్డి, అనూషరెడ్డి,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి , ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్యే లు, వైసీపీ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్ కు సన్మానం



**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ జూనియర్ కాలేజ్ నందు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ లయన్ పోతుకుంట రమేష్ నాయుడుకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్,బిజెపి అధ్యక్షులు శివగంగ రెడ్డి తెలియజేశారు.అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి,రీజన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ మాట్లాడుతూ లయన్ పోతుకుంట రమేష్ నాయుడు లయన్స్ క్లబ్ లో మరియు బిజెపి నందు చాలా సేవలు చేయడం జరిగిందని ఆ సేవలను గుర్తించి ఈరోజు ఎన్డీఏ గవర్నమెంట్ లయన్ రమేష్ నాయుడు గారికి శ్రీశైలం దేవస్థానం చైర్మన్ గా ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అలాగే అక్కడ భక్తులందరికీ మంచి సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు మరియు ఏబీవీపీ బిజెపి కార్యకర్తలు పాల్గొనారు.

## ప్రభుత్వ భూముల్లోని కొబ్బరి చెట్లు పేదలకు పంచాలి.



**పోడూరు, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ పోరంబోకు, మురుగు మరియు పంట కాల్వల గట్లు వెంబడి ఉన్న కొబ్బరి చెట్లు ఫల సాయం పేదలకు స్వాధీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామపంచాయతీ వద్ద షేక్ పాదుషా అధ్యక్షతన జరిగిన మహాసభలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులైన నిరుపేదలు 360 రోజులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి జీవనోపాధి కోసం ప్రభుత్వ భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లను వారికి స్వాధీనం చేయడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది గ్రామ పెద్దల స్వాధీనంలో కొబ్బరి ఫల సాయాన్ని ఏళ్ల తరబడి అనుభవిస్తున్నారని చెప్పారు. అలాగే ప్రభుత్వ బంజరు భూములు, అసలు మినహా భూమి పేదలకు పంపిణీ చేయడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. ఉపాధి పనుల్లో కార్మికులకు 200 రోజులు పనులు చెప్పాలని 600 రూపాయలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాది చట్టాన్ని నీరుగారుస్తూ పేదలకు పనులు చూపించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. మహాసభలో మండల కార్యదర్శి షేక్ పాదుషా గత మూడు సంవత్సరాల కార్యక్రమాలు నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యులు చర్చించిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పూతినీడి పద్మ, ఉపాధ్యక్షులుగా మామిడి శెట్టి ఏడుకొండలు, కార్యదర్శిగా కుడుపూడి ప్రసాదు, సహాయ కార్యదర్శిగా షేక్ పాదుషా, కమిటీ సభ్యులుగా కె వి వి సత్యనారాయణ, కే నరసింహమూర్తి, కే నారాయణ ఏడుగురితో పెనుగొండ మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు జక్కం శెట్టి వెంకటలక్ష్మి, మాదాసు నాగేశ్వరరావు, శీలం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాలు,అక్రమాలకు చమరగీతం పలికే ఆయుధం డిజిటల్ బుక్





**వైఎస్ జగన్ నేతృత్వంలో న్యాయయుద్దానికి శ్రీకారండిజిటల్ బుక్ ప్రారంభం**

**అరాచక పాలనకు పరాకాష్ట కూటమి పాలన**

**ప్రతి కార్యకర్త మొబైల్ లో డిజిటల్ బుక్ యాప్ ఉండాలి**

**అన్నమయ్య జిల్లాకేంద్రంరాయచోటి లోని వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథరెడ్డి , హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి లు**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్యాయాలు,అక్రమాలకు చమరగీతం పలికే ఆయుధంగా వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ తీసుకువచ్చిన డిజిటల్ బుక్ మారుతుందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథరెడ్డి , హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు.శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణలో శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో.. అన్యాయాలకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు న్యాయ బాసటగా డిజిటల్ బుక్: గడికోట శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, రాజకీయ వేధింపులకు సరైన న్యాయపూర్వక పోరాటం సాగించేందుకు డిజిటల్ బుక్ ఓ శక్తివంతమైన ఆయుధంగా మారుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.డిజిటల్ బుక్‌ను రెండు మార్గాల్లో వినియోగించవచ్చని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా: ,ఐవీఆర్ఎస్ ఫోన్ నెంబరు: 040-49171718 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ బుక్‌లో కార్యకర్తలు తమ అనుభవాలను, అన్యాయాలను, రాజకీయ దాడుల వివరాలను ఫోటోలు, ఆధారాలతో సహా అప్‌లోడ్ చేయవచ్చునని స్పష్టంచేశారు. అందిన ప్రతి ఫిర్యాదు డిజిటల్‌గా భద్రపరచబడు తుందని తెలిపారు. అధికారంలోకి రాగానే చర్యలు.. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే, కార్యకర్తలపై కుట్రలు పన్నినవారిని చట్టపరంగా శిక్షిస్తామని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి పాలన పూర్తి స్థాయి అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిందన్నారు. ఖాళీ భూముల ఆక్రమణలు, వ్యాపారులపై బెదిరింపులు, నిబంధనల ఉల్లంఘనలు జరుగుచున్నాయని, ప్రభుత్వ యంత్రాంగం మౌనంగా వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు.ఇటీవల ఒక సామాజిక మాధ్యమ కార్యకర్తపై నమోదైన కేసు సీబీఐ దర్యాప్తుకు చేరుకోవడం, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలకు బలాన్నిస్తోం దన్నారు. అధికారులు న్యాయబద్ధంగా, నిర్భయంగా వ్యవహరించా లని, రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా ప్రజల పక్షాన నిలవాలని శ్రీకాంత్ రెడ్డి హితవు పలికారు.ప్రతి కార్యకర్త ఫోన్‌లో 'డిజిటల్ బుక్' ఉండాలి.. ప్రతి కార్యకర్త, అభిమాని తన మొబైల్‌లో డిజిటల్ బుక్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇది కేవలం ఫిర్యాదుల పుస్తకం కాదు ప్రజల బాధలను వెలికి తీసి, వారికి న్యాయం కల్పించే శక్తివంతమైన మార్గదర్శకం అవుతుందని శ్రీకాంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను మానక పోతే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు: వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నేడు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి అన్నారు.ఈ నెల 28 వ తేదీన అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాలలోనూ,29 వ తేదీన మండల కేంద్రాలలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయ న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజలు, రైతులు వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులుపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధిస్తున్నా రన్నారు. శాంతియుతంగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టుచున్నా అక్రమ కేసులు నమోదు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇలాగనే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంటే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. డిజిటల్ బుక్ అన్యాయ బాధితులకు శ్రీరామరక్ష: హిందూపురం వైఎస్సార్సీపీ పరిశీలకుడు రమేష్ రెడ్డి కూటమి ప్రభుత్వ ఆరాచకాలకు, అక్రమాలకు ,అన్యాయాలకు బలవుతున్న వారికి డిజిటల్ బుక్ శ్రీరామరక్షలా మారబోతోందని వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ పరిశీలకుడు రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ బుక్, ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రధాన ఆయుధంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు ఆక్టివిస్టులపై, పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. న్యాయస్థానాల ఆదేశాలను కూడా అవహేళన చేస్తున్న ప్రభుత్వం, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి నెట్టుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తులే గాక, ప్రభుత్వ ఆస్తులపై కూడా కూటమి నేతలు కన్నేశారన్నారు.రాబోయే రోజులలో వైఎస్ఆర్‌సీపీ పాలన రాబోతుందని, అన్యాయాలకు కారణమైన అధికారులు, కూటమి నాయకులును చట్టం ముందు నిలబడే రోజులు దరిదాపుల్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు సాదక్ అలీ, షబ్బీర్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ ,సుగవాసి శ్యామ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, చిన్నమండెం చుక్కా అంజనప్ప, ఖలీల్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి బేపారి అసద్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, ఫైరోజ్,బేపారి జబీఉల్లా ఖాన్, బాబులు,వాల్మీకిసంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, సోషియల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, ట్రేడ్ యూనియన్ అశోక్, మాజీ ఎంపీటిసి సగినాల శివ శంకర్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, రాయచోటి ఎస్ సి సెల్ అధ్యక్షుడు రెడ్డెయ్య, అజ్మతుల్లా ఖాన్,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,

## మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు



**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోనే స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి గారి పుట్టినరోజును పురస్కరించుకొని రాయచోటి కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి గారు మరియు సోదరుడు రాహుల్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మండిపల్లి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు



**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి మండలం ఎస్ఎన్ కాలనీ శివనంది సర్కిల్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నందు దసరా నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారము ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి గా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు ఇతర భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయముకు చేరుకున్నారు. ఈ రూపంలో అమ్మవారిని భక్తితో కొలిచినచో సకల సౌభాగ్యాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారని ప్రధాన అర్చకులు నటరాజస్వామి తెలిపారు. మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రసాదమును భక్తులకు అందజేశారు ఆలయ పర్యవేక్షకులు ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అరమాటి శివగంగ రెడ్డి. ఈ దసరా మహోత్సవ వేడుకలలో భాగంగా ఆలయంలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలుతోపాటు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా...?



**సుండుపల్లె సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ కొత్త జంగంపల్లెకు సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది దర్జాగా కబ్జా చేస్తున్నారు. కొత్త జంగంపల్లి నుండి పాత జంగం పల్లెకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు కాటం రాజును ఏర్పాటు చేసుకొని అక్కడ చెట్ల కుప్ప వేసి సంక్రాంతి పండుగను జరుపుకునేవారు. గతంలో కూడా ఆ స్థలం కబ్జాకు గురవుతుండడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి బోర్డును కూడా ఏర్పాటు చేశారు. అయితే పాత జంగంపల్లికి చెందిన కొంతమంది రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును పక్కనపెట్టి ప్రభుత్వ స్థలాన్ని గత రెండు రోజులుగా జెసిపి యంత్రాల ద్వారా చదివిస్తూ మట్టిని తీసి కబ్జాకు పాల్పడుతున్నారు.స్థానికులు ప్రభుత్వ స్థలం భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు ఉంటుందని చెబుతున్నప్పటికీ కబ్జాదారులు ఆగడం లేదు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.అక్రమార్కులు దర్జాగా కబ్జా చేస్తున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడి భవిష్యత్తు అవసరాలకు ఉండే విధంగా చూడాలని పాతజంగంపల్లి,కొత్త జంగంపల్లి ప్రజలు కోరుతున్నారు.

# రహదారి అభివృద్ధి పనుల పై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే వసంత

*నియోజవర్గ అభివృద్ధి పనులపై చర్చ!*

**జి.కొండూరు:(సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత శనివారం ఏపీ అసెంబ్లీలో....మైలవరం నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని,పలు సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ. ...జి.కొండూరు నుంచి గంగినేని వరకు రహదారి అభివృద్ధి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా నిలిచిందన్నారు.అలాగే తెలంగాణ-ఏపీలను కలిపే ఈ ప్రధాన రహదారి అభివృద్ధికి 40 కోట్ల రూపాయలు ఎన్.డి.పి నిధులు మంజూరు అయ్యాయని, దాదాపు 80 శాతం పనులు కూడా పూర్తి అయినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ రహదారి పూర్తి అయ్యేందుకు ఆర్.డబ్ల్యు.ఎస్ పైపులైన్ మార్చాల్సి ఉందనీ,తాగునీటి పైపులైను మార్పు చేసే క్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్, ఆర్ అండ్ బి శాఖల మధ్య ఏర్పడిన సమన్వయ లోపంతో రహదారి అభివృద్ధి నిలిచిందన్నారు. అలాగే దీన్ని పరిష్కరించాలని,హావేలి ముత్యాలంపాడు వద్ద బుడమేరుపై శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మించాల్సి ఉందన్నారు.అలాగే కందులపాడు నుంచి గణపవరం, అక్కడినుంచి విజయవాడ-విస్సన్నపేట రహదారి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. దీని అభివృద్ధికి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అసెంబ్లీలో తెలిపారు.





## రంగన్నాధ పేటలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పొందూరు మండలం రంగన్నాథ పేట గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడివలస పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ కె నవీన్ ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. రక్త పరీక్షలు ,స్క్రీనింగ్ టెస్ట్ లు ,రక్తపోటు ,మధుమేహం , కాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా గర్భిణీలకు పోషకాహారాన్ని అందించారు. అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు , మెడికల్ , హెల్త్ ,పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.


## అక్షరాంధ్ర కార్యక్రమం పై అవగాహన సదస్సు.

**పోదూరు, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జి పోదూరు మండలం, పోదూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులురాలు సబ్బితి సుమంగళి అధ్యక్షతన ఎన్ఆర్ఇజి ఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అక్షరాంధ్ర కార్యక్రమం పై అలాగే గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి అక్షరాంధ్ర కేంద్రాలు పై మరియు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పై అదేవిధముగా అక్టోబర్ 2 వ తేదీ నుండి ప్రారంభమగు ఉల్లాస (అక్షరాంధ్ర) కార్యక్రమం పై ఎంపీపీ సబ్బితి సుమంగళి, ఎంపీడీఓ లు ఫీల్డ్ అసిస్టెంట్ లకు అవగాహన




కల్పించారు.అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ లు మరియు వాలంటీర్లకు పుస్తకాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎం వైభవతి,మండల అదనపు అధికారి కోట బాబూరావు,ఎంఈఓ , తెదేపా మండల అధ్యక్షులు రమేష్ రాజు , వాలంటరి టీచర్లు పాల్గొన్నారు.

## అన్నమయ్య కలెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నిశాంత్ కుమార్ ని, ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్ కుమార్ ను శనివారం ఉదయం రాయచోటి వారి కార్యాలయాల్లో వైఎస్సార్సీపీ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు జిల్లాలో సమగ్ర అభివృద్ధి, శాంతి భద్రతల కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హేకథాన్-225 ఆవిష్కరణల ప్రదర్శన






**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకతాన్-225 ఆవిష్కరణల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడానికి నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తున్న దని వివరించారు. ఇలాంటి ప్రదర్శన వలన విద్యార్థుల ప్రతిభను దేశానికి పరిచయం చేయడమే కాకుండా కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా విభిన్న విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం గర్వకారణమని వివరిస్తూ వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను ప్రాజెక్టుల రూపంలో రూపొందించడం ప్రాక్టికల్ గా అవగాహన పెంచుకోవచ్చని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ హేకత్ ఆన్ వంటి జాతీయస్థాయి ఆవిష్కరణలతో విద్యార్థుల సృజనాత్మకతకు సాంకేతికతను మిళితం చేసి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవచ్చని తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ జ్ఞాపికలను బహు కరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభాహన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# సమాజంలో "స్వేచ్ఛ"మనిషి మీద చూపే ప్రభావం ఎలా ఉంటుంది



**జి.కొండూరు:(సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు, స్పెషల్ స్టోరీ):** ప్రతి మనిషి తన జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది గట్టిగా మాట్లాడేది స్వేచ్ఛ గురించే.. ఒకప్పుడు స్వేచ్ఛ లేని జీవితాలు చాలా ఉండటం వల్ల స్వేచ్ఛ స్పృహించుకోవడం లక్ష్యమని, అది హక్కు అని సమాజంలో పౌరులు గట్టిగా నిర్ణయించుకున్నారు. అయితే.. స్వే చ్ఛకు సంబంధించి పలువురిలో ముఖ్యంగా నేటి యువతరంలో చాలా దురభిప్రాయలు వున్నాయి. స్వేచ్ఛకు వారు ఇచ్చుకునే నిర్వచనాలు పూర్తిగా వేరుగా ఉంటున్నాయి. కేవలం డబ్బు ఉండటాన్ని, భౌతికంగా నచ్చినట్టు జీవించడాన్ని, ముఖ్యంగా విచ్చలవిడితనాన్ని మాత్రమే స్వేచ్ఛగా భావించే పరిస్థితి ప్రస్తుత సమాజంలో నెలకొని వుంది.ఈ కంజ్యూమరిస్ట్ ధోరణి తాలూకు స్వేచ్ఛ వాస్తవానికి మనిషిని మానసికంగా ఎదగనీయదు. ఇదంతా కేవలం పైకి కనిపించే ఆడంబరం మాత్రమే. ఇలా ఉండటం వల్ల మనిషిలో కలిగే మార్పులు ఏమీ లేకపోగా ఇంకా వ్యక్తిత్వ పరంగా దిగజారిపోతాడు. తమ అస్థిత్వంలో భద్రతా రాహిత్యానికి లోనయ్యే వ్యక్తులు, తమ చుట్టూ సిరి సంపదలను, వస్తు సముదాయాన్ని పోగు చేసుకోవటం ద్వారా ఈ అభద్రతా భావాన్ని అధిగమించాలని చూస్తున్నారు. అయితే ఈ పోటీ ప్రపంచంలో శృతిమించిన భౌతిక సంపదలను సంపాదించడం. వాటి వల్ల సుకెబాన్ని పొందాలనే తాపత్రయం మనిషిని విముక్తి చేయలేదు.కాలంతో పాటు ఈ సంపాదన%% సుఖాల దారులు క్రమంగా మరొకరితో పోల్చుకుంటూ పెరుగుతూ ఉంటాయే తప్ప తృప్తితో ఆగిపోయేవి కాదు. ఇలా పోటీగా ఇతరులతో పోల్చుకునే మనస్థత్వం వ్యక్తిని మరింత అభద్రతా భావానికి గురిచేస్తుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛ తాలూకు నిజమయిన సారం యొక్క వక్రీకరణ.దీనికి ఒక ఉదాహరణ చెప్పవచ్చు.ఇద్దరు స్నేహితులు ట్రెక్కింగుకు వెళ్లి ఒక కారడవిలో చిక్కుకు పోయారు. ఆ అడవి నుంచి ఎలా బయటపడాలో తెలియని పరిస్థితిలో వారు ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో వీరిలో ఒకరు తాను స్వేచ్ఛా మానవుడినని, తన యిష్టమైన రీతిగా అడవినుంచి బయటపడే మార్గాన్ని ఎంచుకోగలనని భావించాడు. కాగా రెండో వ్యక్తి ప్రకృతిలో కొన్ని నియమ నిబంధనలు సూత్రాలు వున్నాయని భావించి ఆ అడవినుంచి బయట పడేందుకు సూర్యచంద్రుల స్థానాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అనుకొన్నాడు. అంటే అతను ప్రకృతి నియమాలకు లోబడి తన మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకొన్నాడు.ఇద్దరిలో ఎవరు ఖచ్చితంగా అడవినుంచి బయట పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయో మనం వేరే ఆలోచించనవసరం లేదు. ప్రకృతి నియమాలకు లోబడి ప్రవర్తించిన వ్యక్తికే ఆ కారడవినుంచి సజీవంగా బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఈ ఉదాహరణ మనం ప్రజల మధ్య నివసిస్తున్న తీరుకు కూడా వర్తిస్తుంది. మన నాగరిక సమాజంలో విజయవంతంగా జీవితంలో ముందుకు దూసుకు వెళ్ళాలంటే, ఈ సమాజానికి కూడా కొన్ని నియమ నిబంధనలు,సూత్రాలు వర్తిస్తాయని గుర్తించిన వారికే అది సాధ్యమవుతుంది. అలా కాకుండా వ్యక్తిగత స్వేచ్ఛ భ్రమలో విశృంఖలంగా ప్రవర్తించే వ్యక్తి స్వేచ్ఛారహితుడిగానూ, చివరకు వైఫల్యం చెందే వాడిగానే మిగిలిపోతాడు.

## చుండువారిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమునకు హాజరైన చమర్తి





**రాజంపేట సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** మిట్టమీద పల్లి గ్రామపంచాయతీ లో చుండువారిపల్లి నందు జరిగిన శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తికి ఘనస్వాగతం పలికిన చుండువారిపల్లి గ్రామస్తులు. మరియు యువత. స్వాగత అనంతరం దేవాలయమునకు చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని గ్రామంలో ప్రజలకు స్వామివారి అనుగ్రహం ప్రసాదించి వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని దుశ్యాలువ కప్పి పూలమాలతో సన్మానించిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, రాజంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే ధ్యేయం! - జిల్లావ్యాప్తంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు



**రాయచోటి, సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, ఐపీఎస్ గారి ఆదేశాలు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో వాహనదారులు, ప్రజలకు పోలీసులు ముఖ్యమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సురక్షిత ప్రయాణానికి పాటించాల్సిన ముఖ్య నియమాలు సూచనలు తెలియజేశారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. ఈ నియమాన్ని ఉల్లంఘించిన తల్లిదండ్రులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచం లాంటిదని అధికారులు వివరించారు.వేగంగా మరియు పరిమితికి మించి లోడ్ చేసి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుందని తెలిపారు.ఆటో డ్రైవర్లు నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్యా నేరం అని పోలీసులు స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. డ్రంకెన్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రయాణాన్ని కూడా సురక్షితంగా మార్చాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి..





రాయచోటిమండలం శిబ్యాల గ్రామం మల్లయకుంటపల్లి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు శెట్టిపల్లె జనార్దన్ రెడ్డి కుమార్తెకు నేడు వివాహం జరిగింది. మల్లయ్యకుంటపల్లె లో నూతన వధూవరులను వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి రాయచోటిమండలం శిబ్యాల గ్రామం, మల్లయకుంటపల్లి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు తాటిగుంట్ల సుబ్బారెడ్డి రామాంజులమ్మ కుమారుని వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. వైస్ ఎంపీపీ బోడ్రెడ్డి నాగసుబ్బమ్మ, బోడ్రెడ్డి నారాయణరెడ్డి, నాయకులు రఘునాథ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, పురం హరినాథ్, శంకర, బధ్రరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయిరాం, రెడ్డి రామ్, బండి సుధాకర, కన్వీనర్లు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె లో వ్యాపారి అదృశ్యంపై కలకలం




**మదనపల్లె సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో వ్యాపారి అదృశ్యం పై కలకలం రేగుతోంది. మదనపల్లె చిత్తూర్ బస్టాండులోని గాయత్రి మెడికల్స్ యజమాని శ్రీకాంత్ అదృశ్యమయ్యాడు. శనివారం ఉదయం శ్రీకాంత్ బైకు బెంగళూరు రోడ్డు, చిప్పిలి హంద్రీనీవా కాలవగట్టుపై ఉండడంతో నీటిలో ఏమైనా పడిపోయాడా..?లేక బైక్ ను అక్కడ వదలిపెట్టి ఎక్కడికైనా వెళ్లాడా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీకాంత్ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

## మంత్రి తనయునికి లండన్ బ్రిడ్జ్ లో జన్మదిన శుభాకాంక్షలు






**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి కి లండన్ బ్రిడ్జి లో కూనసిసుబ్బరాజు తనయుడు వీరప్రసాద్ యాదవ్. రాళ్లపల్లి వేణుగోపాల్ తనయుడు రాహుల్ నాయుడు లు స్వయంగా కలిసికేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు శనివారం సాయంత్రం తెలియజేసారు.

## రాయచోటిలో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్



**రాయచోటి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** శనివారం సాయంత్రం అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి టౌన్‌లో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 7మంది మైనర్లను గుర్తించి, వారిని తల్లిదండ్రులతో సహా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి, అధిక మొత్తంలో జరిమానా విధించారు. మైనర్‌తో పాటు వాహనం ఇచ్చిన యజమానులు కూడా చట్టరీత్యా ముద్దాయిలవుతారని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సీఐ బి.వి. చలపతి కోరారు.

## ప్రజా సమస్యల పై అధికారులు వేగంగా స్పందించాలి

**కార్యకర్తల కు అధికారులు గౌరవించి సహకరించాలి**

**గ్రామాలలో అధికారులు,కార్యకర్తలు కలిసి పనిచేయాలి**

**ప్రమాదవశాత్తు గాయపడిన జూనియర్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులకు 50000. ఆర్థిక సహాయం చేసిన**

**రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అధికారులు ప్రజా సమస్యలపై వేగంగా స్పందించాలని, అలాగే కూటమి కార్యకర్తలకు గౌరవం ఇస్తూ గ్రామాలలో అధికారులు,నాయకులు కలిసి అభివృద్ధి లో భాగస్వాములు కావాలని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు సూచించారు.శనివారం రాజంపేట లో అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని,ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజలకు గౌరవంగా సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. అలాగే ప్రజలను ఆఫీసులో చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలను సానుకూలంగా విని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మార్వో పీరు మున్నీసా, కుమారస్వామి, ఆర్ఐ శేషం రాజు, గ్రామాల రెవిన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది.

# ఇల్లు కాపాడితేనే పండుగ సంతోషం నిలుస్తుంది"

## దసరా పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి సూచనలు



**రాయచోటి, సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** దసరా పండుగ అనగానే ప్రతి ఇంట్లో సంతోషం, వెలుగులు, పూజలు, బంధువుల కలయికతో సందడి మొదలవుతుంది. అయితే, ఇదే సమయం దొంగలకూ అవకాశాల సమయం అవుతుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ, వివరంగా సూచనలు చేశారు.

### ఎస్పీ గారి సందేశం

" పండుగలు అంటే కుటుంబం, బంధువులతో గడిపే మధురమైన సమయం. ఇంటి వెలుగులు, ఉత్సవ వాతావరణం మన అందరికీ ఆనందాన్ని ఇస్తుంది. కానీ ఈ సమయంలో మనం నిర్లక్ష్యం చేస్తే, దొంగలు ఆ ఆనందాన్ని చెడగొట్టే ప్రమాదం ఉంది. చాలాసార్లు ప్రజలు పండుగ ఉత్సాహంలో ఇంటిని వదిలి బంధువుల దగ్గరికి వెళ్తారు. అప్పుడు ఖాళీ ఇళ్లు దొంగలకు టార్గెట్ అవుతాయి. ఒక్క చిన్న జాగ్రత్త మరిచినా, అది పెద్ద నష్టానికి కారణమవుతుంది. తలుపులు సరిగా తాళం వేయకపోవడం, బయట తాళం వేసి వెళ్ళిపోవడం, విలువైన వస్తువులు ఇంట్లో వదిలేయడం ఇవన్నీ దొంగలకు ఆహ్వానం పలికినట్టే. మీరు ఇంటి వద్ద లేకపోయినా, మీ ఇల్లు సురక్షితంగా ఉందన్న నమ్మకం మీకు ఉండాలి. ఆ నమ్మకం రావాలంటే ముందుగానే భద్రతా చర్యలు తీసుకోవాలి. ఇంట్లో సీసీ కెమెరాలు, అలార్మ్ సిస్టమ్స్, సెన్సార్ లైట్లు అమర్చండి. ఇవి దొంగలను భయపెడతాయి, పోలీసులు విచారణ చేయడానికి సహాయపడతాయి. విలువైన వస్తువులు ఎప్పుడూ ఇంట్లో వదిలేయవద్దు. అవి తప్పనిసరిగా బ్యాంక్ లాకర్‌లో ఉంచాలి. నగలు, నగదు, ముఖ్య పత్రాలు ఇంట్లో ఉంటే దొంగలకే లాభం, మీకే నష్టం. గేట్లకు బయట తాళం వేసి వెళ్ళవద్దు. అది "ఇల్లు ఖాళీగా ఉంది" అని ప్రకటించినట్టే అవుతుంది. లోపల తాళం వేసుకోవాలి. పండుగ రోజుల్లో వాడల్లో, ఊర్లలో పరిచయం లేని వ్యక్తులు తిరుగుతుంటే జాగ్రత్తగా గమనించండి. వారు అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీరు ఊరికి వెళ్తున్నా, బంధువుల దగ్గరికి వెళ్తున్నా, ముందుగా మీ ప్రాంతానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి. పోలీసులు అదనపు పర్యవేక్షణ చేస్తారు. ఒక ఇంట్లో జరిగే చోరీ, ఆ కుటుంబానికే కాదు, చుట్టు పక్కల వారికీ కూడా భయాందోళన కలిగిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలి. పండుగ అనేది ఆనందం పంచుకునే సమయంబీ అది దొంగతనాలతో చెడిపోకూడదు. మీ జాగ్రత్తలే మీ ఇంటికి రక్షణ కవచం. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉంటేనే, సమాజం సంతోషంగా ఉంటుంది. అందరూ జాగ్రత్తలు పాటించి, సురక్షితంగా, ఆనందంగా దసరా పండుగ జరుపుకోవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను."

ప్రజలకు సూచించిన ముఖ్య జాగ్రత్తలు ప్రధాన తలుపులు, వెనుక తలుపులు, కిటికీలు అన్నీ బలమైన తాళాలతో భద్రపరచాలి. బంగారు ఆభరణాలు, నగదు, ముఖ్య పత్రాలు బ్యాంక్ లాకర్‌లో ఉంచాలి. గేట్లకు బయట తాళం వేయొద్దు. ఇంటి ముందు, వెనుక భాగాల్లో సీసీ కెమెరాలు, అలార్మ్‌లు, సెన్సార్ లైట్లు అమర్చాలి. మీరు స్వగ్రామానికి లేదా బందువుల ఇండ్లకు వెల్లుతున్నట్లు అయితే దయ చేసి బయలుదేరే ముందే మీ ప్రాంత పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించండి. నిగా పెంచేందుకు అది తోడ్పడుతుంది. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మీరు ఒక చోటు నుండి వేరే చోటుకు ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ఇంట్లో లేనప్పుడు, ఆ వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయి. మీరు ఎక్కడికి వెళ్తున్నారో, ఎప్పుడు వస్తారో అందరికీ తెలిసిపోతే, మీ వ్యక్తిగత భద్రతకు కూడా ఇబ్బంది కలగవచ్చు. అపరిచితులు మిమ్మల్ని ట్రాక్ చేయడానికి లేదా అనుసరించడానికి కూడా అవకాశం ఉంటుంది. మీరు ఉన్న ప్రస్తుత లొకేషన్‌ను లేదా ఇల్లు ఖాళీగా ఉన్న విషయాన్ని సూచించే లొకేషన్ ట్యాగ్‌లు లేదా చెక్-ఇన్‌లు ఉపయోగించకండి. మీ సోషల్ మీడియా పోస్టులు కేవలం మీ కుటుంబ సభ్యులకు లేదా నమ్మకమైన స్నేహితులకు మాత్రమే కనిపించేలా ప్రైవసీ సెట్టింగ్స్‌ను ఎప్పటికప్పుడు సరిచూసుకోండి. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత భద్రత చాలా ముఖ్యం, కాబట్టి మీ జాగ్రత్తలో మీరు ఉండటం చాలా అవసరం. జిల్లా పోలీసుల విజ్ఞప్తి: "జాగ్రత్తగా ఉండండి సురక్షితంగా పండుగ జరుపుకోండి."

# నిన్న కలెక్టర్ కు ఫిర్యాదు నేడు కొనసాగిన నిర్లక్ష్యం

## తంబళ్లపల్లె ఆసుపత్రి నిర్వాకం



**తంబళ్లపల్లె సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో మరోమారు నిర్లక్ష్యపు నీలి నీడలు కమ్ముకున్నాయి. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ పై గత ఎనిమిది మాసాలుగా పలుమార్లు టిడిపి నాయకులు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడం తదుపరి విచారణలతో సరిపెట్టడం పరిపాటిగా మారింది. ఈ విషయమై శుక్రవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, బేరిశ్రీనివాసులు, సిద్ధమ్మ, పురుషోత్తం, కాలా నారాయణ, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున కూటమి నాయకులు, తదితరులు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఓ చిన్నారి మృతి, మరో గర్భిణీ కి కాన్పు చేయక మార్గమధ్యంలో డెలివరీ కావడం, విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, ఇంకా పలు సమస్యలపై కూలంకషంగా వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ కచ్చితంగా విచారణ చేసి చర్యలు చేపడతామని హామీ ఇచ్చి వెళ్లారు. 24 గంటలు గడవకనే శనివారం ఉదయం 10 గంటలకు కూడా ఓపి డాక్టర్ లేకపోవడంతో వృద్ధ రోగుల బాధలు చూడలేక స్థానిక ఫిజియోతెరపి ఓపి నిర్వహించడం విచారకరం. ఆసుపత్రిలో గతంలో పనిచేసిన మెడికల్ ఆఫీసర్ విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరించడంతో అతనిపై కావాలని ఫిర్యాదులు చేసి పంపేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తూనే వచ్చారు. అయినా ఉన్నత అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆసుపత్రి లో నిర్లక్ష్ ధోరణి కొనసాగుతూనే వస్తోంది. శనివారం సంఘటన తో స్థానిక రోగులు సైతం ఆగ్రహానికి గురై నిన్న కలెక్టర్ వచ్చాడని తెలిసిన ఇంత నిర్లక్ష్యమా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆసుపత్రిలో జరుగుతున్న నిర్లక్ష్య ధోరణికి అడ్డుకట్ట వేసి నిరుపేద రోగులకు సకాలంలో వైద్యం అందించాల్సిన బాధ్యత చేపట్టాల్సి ఉంది.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో సూర్యలంక బీచ్ రోడ్లో శక్తి యాప్ అవగాహన కార్యక్రమం

**బాపట్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని సూర్యలంక బీచ్ అగ్రికల్చరల్ కాలేజ్ ప్రాంతంలో మహిళల భద్రత, రక్షణ చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి హెడ్‌క్వార్టర్ టీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై అనిత శక్తి బృందం మహిళలకు శక్తి యాప్ ప్రాధాన్యం, డౌన్లోడ్ చేసే విధానం, అత్యవసర పరిస్థితుల్లో ఆ యాప్ ద్వారా పోలీసులకు ఎలా సమాచారమివ్వాలి, తక్షణ సహాయం ఎలా పొందవచ్చన్న అంశాలపై వివరించారు. మహిళల రక్షణలో ఈ యాప్ కీలకపాత్ర పోషిస్తుందని, ప్రతి మహిళ తప్పనిసరిగా ఈ యాప్‌ను తమ మొబైల్‌లో ఉంచుకోవాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ జనసంచారం అధికంగా ఉండే బీచ్ ప్రాంతాల్లో మహిళలు భయపడకుండా ధైర్యంగా, భద్రతతో విహరించేందుకు ఈ యాప్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాత్రి వేళల్లోనూ ఎక్కడైనా సమస్య తలెత్తినప్పుడు శక్తి యాప్ ద్వారా వెంటనే పోలీసుల సహాయం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు ముని బాబు, జానకి, స్వప్న తదితరులు పాల్గొని మహిళలకు డెమో ఇవ్వడం ద్వారా అవగాహన కల్పించారు. స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో



ఉత్సాహంగా పాల్గొని, శక్తి యాప్ పై అనేక ప్రశ్నలు అడగగా, పోలీసులు వాటికి సమగ్రంగా సమాధానమిచ్చారు.

# విజయవాడ ఉత్సవ్"ఎగ్జిబిషన్ ఎక్స్ పోను ప్రారంభ కార్యక్రమంలో బాలయ్యతో,ఎమ్మెల్యే వసంత

## గొల్లపూడిలో అంగరంగ వైభవంగా....దసరా మహోత్సవాలు!





**జి.కొండూరు:(సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం గొల్లపూడిలో..."విజయవాడ ఉత్సవ్"ఎగ్జిబిషన్ ఎక్స్ పోను ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ...హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పాల్గొని "విజయవాడ ఉత్సవ్" గొల్లపూడి ఎగ్జిబిషన్ ఎక్స్-పోను ప్రారంభించారు. ఈ సందర్భంగానే మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ......విజయవాడ నగర విశిష్టతను దసరా మహోత్సవాలు అత్యద్భుతంగా చాటిచెబుతున్నాయని, అలాగే"ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన వెంటనే 70 సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులు భూములు ఇవ్వడం నిజంగా అభినందనీయమని ఎమ్మెల్యే వసంత తెలిపారు. మైలవరం నియోజకవర్గం త్వరలో గ్రేటర్ విజయవాడలో కలుస్తుందని, దీంతో గొల్లపూడి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేయడం ఆనందకరమన్నారు. అలాగే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సహకారంతో విజయవాడ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వసంత వివరించారు.

# పల్లా శ్రీనివాసరావు ని మర్యాద పూర్వకంగా కలిసిన అంకెం సురేష్ దంపతులు



**జి.కొండూరు:(సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,సతీమణి విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని దంపతులు కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ గణపతి, పజ్జూరు బుల్లి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ ఇళ్లు సాకారం

**నల్గొండ :** తేలకంటిగూడెం లో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశం కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గోన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేసారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇవాళ నాకు అపూర్వ స్వాగతం పలికారు. ధన్యవాదాలు. ఇందిరమ్మ ఇండ్లు ముందు మీ ఊరిలోనే ఇవ్వాలని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న. స్థలంతో కలిపి ఒక్కో ఇంటికి 15లక్షల పై చిలుకు ఖర్చు చేశాం. నిజమైన పేదవారికి ఇళ్ల పట్టాలు ఇస్తుంటే..గృహ ప్రవేశాల్లో పాల్గొంటే నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. మీరు ఎంతో ఆప్యాయత చూపిస్తారు. మీ కండ్లలో నీళు వస్తే..నా కండ్లలో నీళ్లు తిరుగుతాయి. మీకు ఏ కష్టం వచ్చినా నేను ఉంటా. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాది. పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టే ఇవాళ ఇందిరమ్మ ఇండ్ల కల సాకారం అయింది. ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ఏర్పాటు చేస్తున్నాం. మీరు అడిగినవి,అడగనవి అన్ని చేసుకుంటూ పోతున్న. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ లకు ఓటు వేసి ఆశీర్వదించాలిని కోరుతున్న. ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉంటా...ఆపదలో ఉన్న వారు ఏ పార్టీ అని ఏనాడు నేను చూడలేదు. కుల,మతాలకు,రాజకీయాలకు అతీతంగా సాయం చేస్తున్నామని అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com